ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -116 | పేజీలు - 08 | వెల - 03/- | గురువారం 7 ఆగస్టు 2025

# 15న స్త్రీశక్తికి శ్రీకారం

**40వేల హెయిర్ కటింగ్ షాపులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్**

**నూతన బార్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం**

**ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం**

**'స్త్రీశక్తి' పథకానికి 15న రాష్ట్రవ్యాప్తంగా శ్రీకారం**

**అరకు, భవానీ ఐలాండ్స్‌లో మరిన్ని సౌకర్యాలు**

**వైష్ణవి ఇన్‌ఫ్రా కంపెనీకి 25 ఎకరాల తితిదే భూమి**



**సింగపూర్‌మంత్రులను జగన్ బెదిరించారన్న చంద్రబాబు**

**కేబినేట్ సమావేశ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి**



**అమరావతి,ఆగస్టు 6 (రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్రంలో నూతన బార్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని ఏపీ సమాచార, ప్రసారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. 'స్త్రీ శక్తి' పేరుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందన్నారు. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు పార్థసారథి వెల్లడించారు. బుధవారం వెలగపూడిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు కీలక అంశాలను ప్రస్తావించడంతోపాటు- తమ సింగపూర్ పర్యటనకు సంబంధించిన అంశాలను ఈ సందర్భంగా మంత్రులతో సీఎం చంద్రబాబు పంచుకున్నారు. మిగతాది 2లో...



# భారత్ పై మరో పిడుగు

**భారత దిగుమతులపై మరో 25% అదనపు సుంకం విధిస్తూ ట్రంప్ ఉత్తర్వు**

- ◆రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడమే కారణమని స్పష్టం చేసిన అమెరికా
- ◆రష్యాపై ఆంక్షలను బలపరిచేందుకే ఈ చర్యలని తెలిపిన వైట్ హౌస్
- ◆21 రోజుల తర్వాత అమల్లోకి రానున్న కొత్త టారిఫ్‌లు
- ◆ఇప్పటికే రవాణాలో ఉన్న సరుకులకు సెప్టెంబర్ 17 వరకు మినహాయింపు


2లో.

# చైనా పర్యటనకు మోదీ

**గల్వాన్ ఘర్షణ తర్వాత మొదటిసారిగా...**

**షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) సదస్సులో పాల్గొనేందుకు మోదీ చైనా పర్యటన**

**ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో తియాంజిన్‌లో శిఖరాగ్ర సమావేశం**

**సరిహద్దు గస్తీపై ఒప్పందం తర్వాత మెరుగైన సంబంధాలు**

**ఇటీవలే చైనాలో పర్యటించిన రాజ్‌నాథ్, జైశంకర్, అజిత్ డోభాల్**

**నాలుగేళ్లుగా నెలకొన్న ప్రతిష్టంభనకు తెర!**


2లో.



# అమెరికా చర్యలు అన్యాయం..

**ట్రంప్ అదనపు టారిఫ్ లపై కేంద్రం స్పందన**

**ఇంధన భద్రత కోసమే రష్యా నుంచి దిగుమతులు అని వెల్లడి**

**21 రోజుల్లో అమల్లోకి రానున్న కొత్త టారిఫ్‌లు**

**జాతీయ ప్రయోజనాల రక్షణకు కట్టుబడి ఉంటామని స్పష్టీకరణ**

**న్యూఢిల్లీ,ఆగస్టు 6 (రిపబ్లిక్ న్యూస్)** భారత్ ఉత్పత్తులపై అదనపు సుంకాలు విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. దీన్ని దురదృష్టకరమైన చర్యగా పేర్కొంది. అదనపు సుంకాల విధింపును అన్యాయం, అసమంజసమైనవిగా భారత విదేశాంగశాఖ తన ప్రకటనలో పేర్కొంది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి

# ఏపీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా జేడీ శీలం, మస్తాన్ వలి...

**ఏపీ కాంగ్రెస్‌కు ఇద్దరు**

**కొత్త వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం**

జేడీ శీలం, మస్తాన్ వలీలకు కీలక బాధ్యతలు అప్పగింత
ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ఆమోదంతో అధికారిక ప్రకటన
25 మంది సభ్యులతో పొలిటికల్ అఫైర్స్ కమిటీ ఏర్పాటు
కమిటీ ఛైర్మన్‌గా రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మాణికం ఠాగూర్


2లో.

# హజ్ యాత్రికుల అకౌంట్లలోకి రూ.లక్ష జమ

**మంజూరైన 24 గంటల వ్యవధిలోనే చెల్లింపులు పూర్తి    మైనారిటీలకు అండగా కూటమి ప్రభుత్వం**

**రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**అమరావతి ఆగస్టు 6( రిపబ్లిక్ న్యూస్) :** విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రాన్ని మొదటి ప్రాధాన్యతగా ఎన్నుకొని హజ్ యాత్ర- 2025ను దిగ్విజయంగా పూర్తి చేసి వచ్చిన హజ్ యాత్రికులకు ఒక్కొక్కరికి రూ.లక్ష సాయాన్ని ప్రభుత్వం చెల్లించింది. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 72 మందికి రూ.72 లక్షలు మంజూరు చేసిన 24 గంటల వ్యవధిలోనే నేరుగా వారి బ్యాంక్ అకౌంట్ లలోకి మొత్తాన్ని బదిలీ చేసి హామీని నిలబెట్టుకోవడం జరిగిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ బుధవారం అమరావతి లో విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. మిగతాది 2లో...



# 42శాతం రిజర్వేషన్లు ఇస్తారా..గద్దె దింపాలా?

**బిసి రిజర్వేషన్లపై మీకెందుకు కక్ష**

**తెలంగాణపై గుజరాతీల పెత్తనం ఏంది?**

**మోడీపై నేరుగా విమర్శలు గుప్పించిన సిఎం రేవంత్**

**ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నాల ఉద్వేగ పూరిత ప్రసంగం**

**బిజెపి, బిఆర్ఎస్ తీరును తూర్పారా పట్టిన రేవంత్ రెడ్డి**



**న్యూఢిల్లీ,ఆగస్టు 6 (రిపబ్లిక్ న్యూస్) :** బీసీ రిజర్వేషన్ల బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపకపోతే.. ప్రధాని మోడీని గద్దెదించి, రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుని బీసీ రిజర్వేషన్లు సాధించుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ మెడలు వంచేందుకే ఢిల్లీలో మహాధర్నా చేపట్టామని.. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లులకు ఆమోదం తెలకపపోతే మిగతాది 2లో...

# 20 లక్షల ఉద్యోగాల కల్పనకు కష్టపడి పనిచేస్తున్నాం

**'సోలార్, విండ్ ఎనర్జీ టాలెంట్ హబ్ గా ఆంధ్రప్రదేశ్' అనే అంశంపై సదస్సు**

**విజయవాడ నోవాటెల్ హెూటల్ లో కార్యక్రమం ముఖ్య అతిథిగా మంత్రి నారా లోకేశ్**

**అమరావతి ఆగస్టు 6( రిపబ్లిక్ న్యూస్) :** మారుతున్న కాలానికి అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం ద్వారా భవిష్యత్ లో అద్భుతమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. విజయవాడ నోవాటెల్ హెూటల్ లో 'సోలార్, విండ్ ఎనర్జీ టాలెంట్ హబ్ గా ఆంధ్రప్రదేశ్' అనే అంశంపై ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్, స్వనీతి ఇనీషియేటివ్ సంయుక్తంగా నిర్వహించిన గ్రీన్ ఎనర్జీ కాన్ఫరెన్స్ కు మంత్రి నారా లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మిగతాది 2లో...



# 15న స్త్రీశక్తికి శ్రీకారం

**(మొదటి పేజీ తరువాయి)**

పర్యాటక రంగంలో పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని.. అరకు, భవానీ ఐలాండ్స్‌లో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి చెప్పారు. రూ.900 కోట్ల ఏపీ బీడీసీఎల్ రుణాలకు ప్రభుత్వ హామీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. వైష్ణవి ఇన్‌ఫ్రా కంపెనీకి 25 ఎకరాల తితిదే భూమిని ఇచ్చేందుకు క్యాబినెట్ అనుమతి ఇచ్చినట్లు వెల్లడించారు. బీసీ వర్గాల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని చెప్పారు. మత్స్యకారులు, నాయీ బ్రాహ్మణులకు గౌరవ వేతనం పెంచామన్నారు. 40వేల హెయిర్ కటింగ్ షాపులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు- తెలిపారు. స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నామని.. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కేబినెట్ మంత్రులను సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. అయితే ఆగస్ట్ 15వ తేదీ.. స్వాతంత్ర దినోత్సవమని.. ఆ రోజు చాలా కార్యక్రమాలు ఉంటాయని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు మంత్రులు విన్నవించారు. కానీ టైమ్ అడ్జెట్ చేసుకుని ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరుకావాలని వారికి సీఎం సూచించారు. ఇక ఈ కేబినెట్ సమావేశంలో కొత్త బార్ పాలసీను ఆమోదించారు. అయితే కల్లు గీత కార్మికుల కోసం కేటాయించిన షాపుల్లో బినామీలు వస్తే సహించనని హెచ్చరించారు. ఆర్టీసీ బస్సుల్లో స్త్రీలకు ఉచిత ప్రయాణం ప్రారంభానికి ముందే.. ఆటో డ్రైవర్లను పిలిపించి వారితో మాట్లాడాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ సమావేశంలో సూచించారు. ఈ సూచనపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఆటో డ్రైవర్లను వెంటనే పిలిపించి వారితో సమావేశం ఏర్పాటు-చేయాలని అధికారులకు సీఎం ఆదేశించారు. వారితో మాట్లాడి తగిన సహాయం చేయాలని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా సూచించారు.వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ దెబ్బకు సింగపూర్ వాళ్లు ఎట్టి పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్‌కు రానని చెప్పారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో వారు.. అక్కడికి వెళ్లి సింగపూర్ మంత్రులను బెదిరించారని చెప్పారు. కేసులు పెడతామని బెదిరించి వాళ్లను భయపెట్టే పరిస్థితి జరిగిందని తెలిపారు. అలాగే సీడ్ క్యాపిటల్‌లో తాము భాగస్వామ్యం కాబోమని వారు స్పష్టం చేశారని పేర్కొన్నారు.

పార్టనర్ షిప్ సమ్మిట్‌కు వాళ్లని రమ్మని ఆహ్వానించామని తెలిపారు. స్నేహ సంబంధాలు కొనసాగించాలని వారిని సూచించినట్లు- పేర్కొన్నారు. అందుకు వాళ్లు సైతం ఒప్పుకున్నారని చెప్పారు.. సింగపూర్ పర్యటనలో భాగంగా మొత్తం 41 సమావేశాల్లో పాల్గొన్నానన్నారు. బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ప్రమోషన్‌లో భాగంగా ఏపీకి పెట్టు-బడులు ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు జులై 26 నుంచి 31వ తేదీ వరకు సింగపూర్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులు, కంపెనీ సీఈఓలు, పారిశ్రామికవేత్తలతో ఆయన వరుసగా భేటీ-లు నిర్వహించారు. ఆ క్రమంలో పెట్టు-బడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, వనరులు, ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, పారిశ్రామిక పాలసీ, భూమి లభ్యత తదితర అంశాలను వారికి సీఎం చంద్రబాబు సోదాహరణగా వివరించారు.

ఇక ఈ ఏడాది నవంబర్‌లో విశాఖపట్నం వేదికగా పెట్టు-బడుల సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు సింగపూర్‌లోని పారిశ్రామికవేత్తలను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. అలాగే ఈ పర్యటనలో భాగంగా రౌండ్ టేబుల్ సమావేశాలు సైతం నిర్వహించారు. అదే విధంగా ఆ దేశంలోని వివిధ మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ సంస్థలను సీఎం చంద్రబాబు సందర్శించిన విషయం విదితమే. ఈ సింగపూర్ పర్యటనలో సీఎం చంద్రబాబు వెంట.. మంత్రులు నారా లోకేష్, టీ-జీ భరత్, పి నారాయణతోపాటు- పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ పర్యటనను ముగించుకుని జులై 30వ తేదీన చంద్రబాబు, మంత్రులు లోకేష్, టీ-జీ భరత్‌లు అమరావతికి తిరిగి వచ్చిన విషయం తెలిసిందే.జగన్ ప్రభుత్వ నిర్వాకంతో సింగపూర్ ప్రభుత్వం భయపడిందని సీఎం చంద్రబాబు అన్నారు. సడలిన నమ్మకాన్ని పునరుద్ధరించేందుకు చాలా కష్టపడాల్సి వచ్చిందని చెప్పారు. మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం రాజకీయాంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. పెట్టుబడుల సదస్సుకు వచ్చేందుకు సింగపూర్ ప్రభుత్వం తేలిగ్గా అంగీకరించలేదన్నారు. వైకాపా హయాంలో సింగపూర్ వెళ్లి మరీ అక్కడి మంత్రులను బెదిరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు ఏడాదిగా సబ్జెక్టు నేర్చుకుంటూ మెరుగ్గా పనిచేశారు. ఇక హనీమూన్ కాలం వదిలి పాలనలో దూకుడు పెంచాలి. తప్పుడు వార్తల ప్రచారం, వైకాపా కుట్రలు, అతి తెలివైన నేరగాళ్ల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలి. మహిళలపై అసభ్య వ్యాఖ్యలను గట్టిగా తిప్పికొట్టాలి. అంతర్జాతీయ సంబంధాలకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు- చేస్తాం. సింగపూర్ విధానాల స్టడీకి మంత్రులు దశలవారీగా అక్కడికి వెళ్లాలి. ప్రభుత్వం పట్ల ప్రజల్లో పూర్తి సానుకూలత ఉంది. మంత్రుల పనితీరుతో అది మరింత పెరగాలి. ఎమ్మెల్యేలతో మాట్లాడా.. పొరపాట్లు- సరిదిద్దుకుంటామని చెప్పారు. జనసేన, భాజపా నేతలు కూడా లోపాలను సరిదిద్దుకోవాలి. మంత్రులు తమ శాఖలపై ప్రాజెక్టు రిపోర్టులు తయారు చేసుకోవాలి. వచ్చే క్యాబినెట్ భేటీలో ప్రతి మంత్రితో వారి శాఖపై మాట్లాడిస్తా అని చంద్రబాబు చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు టికెట్ నమూనాను ఈ సందర్భంగా మంత్రులకు సీఎం చూపించారు.

# 42శాతం రిజర్వేషన్లు ఇస్తారా..గద్దె దింపాలా?

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రధాని మోడీని గద్దె దింపుతామని హెచ్చరించారు. బీజేపీ మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ చెప్పినా మోడీ ప్రధాని పదవి వదులుకోవడం లేదని.. 75 ఏళ్ల నిబంధన ఆయనకి వర్తించదా అని ప్రశ్నించారు. మోడీ గద్దె దిగినా.. దిగకపోయినా.. 2029లో మేమే ఆయనను గద్దె దింపి.. రాహల్ గాంధీని ప్రధానిని చేసుకుంటామని..ఇదే మా శపథమని ఘాటు వ్యాఖ్యలు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని 150 సీట్లకే పరిమితం చేస్తామని సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీ-పీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..రిజర్వేషన్లు 42 శాతం ఇవ్వాలని రెండు బిల్లులను ఆమోదించాం. ఆనాటి సీఎం కేసీఆర్ బీసీలపై కక్ష్య గట్టి తెలంగాణలో 50 శాతం మించకుండా చట్టం చేశారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే చట్టాన్ని తొలగించేందుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును చట్టం చేసి గవర్నర్ రాష్ట్రపతికి పంపించారు. 50 శాతం క్యాప్‌ను తొలగించే ఆర్డినెన్స్ కూడా రాష్ట్రపతి దగ్గరకు వచ్చింది. నాలుగు నెలలు గడిచినా ఆమోదం లేదు. బీసీలకు అన్యాయం చేస్తుంటే గల్లీ నుంచి ఢిల్లీకి వచ్చి ధర్నా చేపట్టాం అని అన్నారు. హైదరాబాద్‌లో, తెలంగాణలో చేస్తే తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు మాత్రమే ఉంటుంది. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేస్తే దేశ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు ఇస్తున్నారు. అదే విధంగా ఇండియా కూటమి పార్టీలు, నేతలు కూడా మద్ధతు ఇస్తున్నారు. తెలంగాణ కోసం పార్లమెంటులో మోదీ సర్కార్?తో కొట్లాడుతామని ధర్నాకు వచ్చి అండగా నిలిచారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జోడో యాత్ర చేసి దేశానికి రాహుల్ హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో కులగణన చేస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారని అంటూ, ఆ హామీ మేరకు 42శాతం చట్టం చేశామని అన్నారు. కామారెడ్డిలో 42 శాతం బీసీ డిక్లరేషన్ ఇచ్చాం. రాహుల్ గాంధీ, సిద్ధరామయ్య కామారెడ్డిలో హామీ ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఏ ఒక్క ముఖ్యమంత్రి చేయని సాహసం మేము చేశాం. కేబినెట్ మంత్రులు నాకు అండగా నిలిచి 300 మంది సీఎంలు చేయలేని పనిని చేసే అవకాశం నాకు కల్పించారు. దేశానికే ఆదర్శంగా నిలబడటానికి తెలంగాణ సీఎంగా నాకు అవకాశం వచ్చింది. రాహుల్ గాంధీ సందేశాన్ని అందిపుచ్చుకుని.. జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. మోడీ సర్కార్ బిల్లులకు ఆమోదం తెలిపే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ, భాజపా నేతలు బీసీ రిజర్వేషన్ బిల్లులను అడ్డుకొని బలహీనవర్గాలకు అన్యాయం చేస్తున్నారని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు ఇస్తామంటే గుజరాత్ వారికి కడుపుమంట ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. గల్లీలో ఉండలేక ఢిల్లీలోనే తేల్చుకుందామని 'చలో ఢిల్లీ' చేపట్టామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలాగైనా సాధిస్తామన్నారు. ఢిల్లీలో ధర్నాకు వంద మంది ఎంపీలు, ఇండియా కూటమి పార్టీలు మద్దతు ఇచ్చాయన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం 4 కోట్ల మంది ముక్త కంఠంతో విజ్ఞప్తి చేశారు. జంతర్ మంతర్ వేదికగా మోదీ, ఎన్డీయేకు సవాల్ విసురుతున్నా. మా డిమాండ్‌ను ఆమోదిస్తారా?మిమ్మల్ని గద్దె దించాలా? మా ఆలోచనలు, బిల్లులను తుంగలో తొక్కే అధికారం మీకు ఎవరిచ్చారు? మోదీ మన బద్ధశత్రువు.. బలహీనవర్గాలకు న్యాయం చేసే ఆలోచన ఆయనకు లేదు. ఆయన మోచేతి నీళ్లు తాగే కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రామచంద్రరావుకు ఏమైంది?తెలంగాణలో మీరు బలహీనవర్గాలను ఓట్లు అడగలేదా?ప్రజలతో మీ అవసరం తీరిపోయిందా?పేరు బంధం తెగిన తెరాస పేగు బంధం కూడా తెలంగాణతో తెగిందా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈసందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై మరోసారి విరుచుపడ్డారు సీఎం రేవంత్ రెడ్డి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పిస్తే.. ఆ రెండు పార్టీలు మోకాలడ్డేస్తున్నాయని ఫైర్ అయ్యారు. బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీలో మేం బిల్లులు ఆమోదిస్తే.. మా బిల్లును తుంగలో తొక్కే హక్కు మీకు ఎవరిచ్చారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీ పేరుతో కాంగ్రెస్ డ్రామాలేస్తుందని డ్రామారావు అంటుండు. కానీ డ్రామాలు ఆడేదే కల్వకుంట్ల ఫ్యామిలీ అని తెలంగాణ రాష్ట్రమంతా తెలుసని రేవంత్ కౌంటర్ ఇచ్చారు. డ్రామా మీ కుటుంబంలో ఉంటే.. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే చిత్తశుద్ధి మాకుందన్నారు. మీ ఇంట్లనే పరిస్థితి సక్కగ లేదు. ఒకరు బీసీలకు మద్ధతు అంటారు.. ఇంకొకాయన అసలు మాట్లాడరు.. మరొకరు మధ్యరకం అంటారు.. అటు- ఇటు- గానీ వాళ్లు నా గురించి మాట్లాతారా అని ఫైర్ అయ్యారు.వంద మీటర్ల గోతి తొవ్వి పాతిపెట్టినా మీకు బుద్ధి రాలేదని బీఆర్ఎస్‌ను ఽ ్ ఢ ి గి ఎ ా ే ం శ ా ం ్ ు . బీసీ రిజర్వేషన్ల బిల్లులకు అసెంబ్లీలో మద్దతు తెలిపిన బీఆర్ఎస్.. ఆ బిల్లులకు కేంద్రం ఆమోదం తెలపాలని ఢిల్లీలో కాంగ్రెస్ చేపట్టిన మహాధర్నాకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు.బీసీల ఓట్లు- మీకు అవసరం లేదా.. బలహీనవర్గాల పట్ల ఇదేనా మీ చిత్తశుద్ధి అని నిలదీశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు నిలదీయట్లేదని ప్రశ్నించారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే ఆ చట్టాన్ని తొలగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చిందని.. ఆ ఆర్డినెన్స్‌ను కూడా కేంద్ర ప్రభుత్వం తొక్కిపెట్టిందన్నారు. ఈ ధర్నాలు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యలే తదితరులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రికుల అకౌంట్లలోకి రూ.లక్ష జమ

**(మొదటి పేజీ తరువాయి)**

విజయవాడ ఎంబార్కెషన్ కేంద్రం కు మొదటి ప్రాధాన్యతను ఇచ్చి, సాంకేతిక కారణాల వలన హైదరాబాద్ ఎంబార్కెషన్ కేంద్రం నుండి హజ్ యాత్ర చేసుకొని వచ్చిన ప్రతి ఒక్క హజ్ యాత్రికుని వ్యక్తిగత అకౌంట్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ తరఫున జమ చేయడం జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం, ఇచ్చిన మాటకు కట్టుబడి హజ్ యాత్రికులకు ఆర్థిక సహాయం ను నేరుగా వారికే వ్యక్తిగత అకౌంట్లలోకి జమ చేసి పారదర్శకతను ప్రభుత్వం నిరూపించిందని తెలిపారు. కాగా హజ్-2026 లో విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుండి బయలుదేరే హజ్ యాత్రికులందరికి ఒక్కోక్కరికి రూ.లక్ష చొప్పున కూటమి ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందుకోసం రాష్ట్రం నుండి అత్యధిక సంఖ్యలో వెళ్లే హజ్ యాత్రికులు విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రంను మొదటి ప్రాధాన్యత గా ఎన్నుకోవాలని కోరారు. మైనారిటీ వర్గాల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు కు ముస్లిం ప్రజానీకం తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

**జిల్లాలవారీగా లబ్ధిదారుల సంఖ్య**

గుంటూరు జిల్లా నుండి 18 మంది, కృష్ణా నుండి 18, అన్నమయ్య నుండి 14, ఎన్టీఆర్ జిల్లా నుండి 11, వైయస్సార్ కడప నుండి నలుగురు, ఏలూరు నుండి ముగ్గురు, బాపట్ల నుండి ఇద్దరు, విశాఖ నుండి ఒక్కరు, కాకినాడ నుండి ఒకరికి రూ. లక్ష ప్రకారం వారి అకౌంట్లకు జమ చేసినట్లు మంత్రి ఫరూక్ తెలిపారు.

## 20 లక్షల ఉద్యోగాల కల్పనకు కష్టపడి పనిచేస్తున్నాం

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ కాన్ఫరెన్స్ కేవలం దేశ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్ ను శక్తివంతం చేయడం, సౌర, పవన శక్తికి నైపుణ్య హబ్ గా ఏపీని తీర్చిదిద్దడమే కాదు.. ప్రపంచ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్ ను శక్తివంతం చేసే దిశగా ఈ కాన్ఫరెన్స్ ను నిర్వహించడం జరుగుతోంది. తద్వారా మన యువతకు ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి అని వెల్లడించారు.దేశంలో ఏ పార్టీ సాధించని విధంగా కూటమి ప్రభుత్వం 94 శాతం స్ట్రైక్ రేట్ తో 164 సీట్లను కైవసం చేసుకోవడం జరిగింది. కూటమి ప్రభుత్వంలో ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాం. ఇందుకోసం అందరం కష్టపడి పనిచేస్తున్నాం. ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. క్లస్టర్ విధానంలో పెట్టుబడులను ఆకర్షిస్తాం. ఇందుకు కావాల్సిన ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేస్తాం. అనంతలో ఆటోమొబైల్, కర్నూలు రెన్యువబుల్ ఎనర్జీ, కడప, చిత్తూరును ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా, నెల్లూరులో ఎయిర్ కండిషనర్స్ వంటి స్పెషలైజ్డ్ మ్యానుఫ్యాక్చరింగ్, ప్రకాశం జిల్లాను సీబీజీ హబ్ గా, గుంటూరు, కృష్ణాను క్యాంటమ్ వ్యాలీ హబ్ గా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలను ఆక్వా హబ్ గా, ఉత్తరాంధ్రను ఫార్మా, డేటా సెంటర్, ఐటీ హబ్ గా, మెడికల్ డివైస్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ గా తయారు చేస్తాం. ప్రతి వంద కిలోమీటర్లకు ఓ క్లస్టర్ ఏర్పాటుచేసి ఆయా రంగాల్లో టాప్ 20 కంపెనీలను తీసుకువచ్చేందుకు కృషిచేస్తున్నాం. దీంతో పాటు నైపుణ్యం పెంపు, నవీన ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో రాష్ట్రానికి అనేక పరిశ్రమలు వస్తున్నాయి. ప్రైవేటు సెక్టార్ తో నైపుణ్యం గల యువతను అనుసంధానించాల్సిన అవసరం ఉంది. సెప్టెంబర్ 1న నైపుణ్యం పోర్టల్ ను ప్రారంభించడం జరుగుతోంది. స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్, సీడాప్ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తాం. ప్రపంచ అవసరాలకు అనుగుణంగా అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. పునరుత్పాదక ఇంధన రంగంలో ప్రపంచవ్యాప్తంగా అనేక అవకాశాలు ఉన్నాయి. ఇందుకోసం రాష్ట్రం చొరవ తీసుకుని యువతకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తాం. అవకాశాలను అందిపుచ్చుకునేలా యువతను సిద్ధం చేయాల్సిన అవసరం ఉంది. నా ఛాలెంజ్ ను స్వీకరించి సుజ్లాన్ సంస్థ ఇప్పటికే 2 నైపుణ్య శిక్షణా కేంద్రాలను నిర్మించింది. అవి ఇప్పటికే పనిచేస్తున్నాయి.

# చైనా పర్యటనకు మోదీ

## గల్వాన్ ఘర్షణ తర్వాత మొదటిసారిగా...

**న్యూఢిల్లీ,ఆగస్టు 6 (రిపబ్లిక్ న్యూస్) :**

భారత్, చైనా సంబంధాలలో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. గల్వాన్ లోయ ఘర్షణల అనంతరం తొలిసారిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చైనాలో పర్యటించనున్నారు. చైనాలోని తియాంజిన్ నగరంలో ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీలలో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ఆయన వెళ్లనున్నారు. 2020లో గల్వాన్‌లో ఇరు దేశాల సైనికుల మధ్య జరిగిన ఘర్షణల తర్వాత ద్వైపాక్షిక సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నాలుగేళ్ల తర్వాత ప్రధాని మోదీ చైనాలో పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది.గత నాలుగేళ్లుగా వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి నెలకొన్న సైనిక ప్రతిష్టంభనకు తెరదించుతూ, సుమారు 3500 కిలోమీటర్ల సరిహద్దులో గస్తీ నిర్వహణపై ఇరు దేశాలు ఇటీవల ఒక ఒప్పందానికి వచ్చాయి. ఈ ఒప్పందం తర్వాత ద్వైపాక్షిక చర్చల్లో కీలక పురోగతి లభించింది. ఈ సానుకూల వాతావరణంలోనే ప్రధాని పర్యటన ఖరారైంది. చివరిసారిగా ప్రధాని మోదీ 2019లో చైనాలో పర్యటించారు. ఆ తర్వాత 2024లో రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సు సందర్భంగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారు.ప్రధాని పర్యటనకు ముందు, గత రెండు నెలలుగా భారత ఉన్నత స్థాయి ప్రతినిధులు చైనాలో పర్యటించారు. జూలైలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఎస్సీవో విదేశాంగ మంత్రుల సమావేశం కోసం తియాంజిన్ వెళ్లి, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో చర్చలు జరిపారు. జూన్‌లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ కూడా వేర్వేరు ఎస్సీవో సమావేశాల కోసం చైనాను సందర్శించారు.

ఈ పర్యటనల సందర్భంగా భారత్ తన వైఖరిని స్పష్టంగా తెలియజేసింది. ఉగ్రవాదంపై ఆందోళనలను చేర్చలేదన్న కారణంతో ఎస్సీవో రక్షణ మంత్రుల సంయుక్త ప్రకటనను భారత్ అంగీకరించలేదు. ఉగ్రవాదంపై ద్వంద్వ వైఖరిని విడనాడాలని, లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని అజిత్ డోభాల్ ఎస్సీవో వేదికగా గట్టిగా డిమాండ్ చేశారు. ఈ పరిణామాల తర్వాత జరుగుతున్న ప్రధాని మోదీ పర్యటనపై అంతర్జాతీయంగా ఆసక్తి నెలకొంది.

# భారత్ పై మరో పిడుగు

## భారత దిగుమతులపై మరో 25% అదనపు సుంకం విధిస్తూ ట్రంప్ ఉత్తర్వు

**న్యూఢిల్లీ,ఆగస్టు 6 (రిపబ్లిక్ న్యూస్) :**

రష్యా నుంచి చమురు కొనుగోలును కొనసాగిస్తున్న భారత్‌పై అమెరికా కఠిన వైఖరి అవలంబించింది. భారతదేశం నుంచి వచ్చే దిగుమతులపై అదనంగా 25 శాతం టారిఫ్ (సుంకం) విధిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం ఒక కార్యనిర్వాహక ఉత్తర్వుపై (ఎగ్జిక్యూటివ్ ఆర్డర్) సంతకం చేశారు. గత వారం ప్రకటించిన 25 శాతం సుంకానికి ఇది అదనం కావడం గమనార్హం.ఉక్రెయిన్‌పై సైనిక చర్య నేపథ్యంలో రష్యాపై విధించిన ఆంక్షలను మరింత బలోపేతం చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వైట్ హౌస్ ఒక ప్రకటనలో వెల్లడించింది. భారతదేశం ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకోవడం తమ జాతీయ భద్రతకు, విదేశాంగ విధానానికి ముప్పుగా పరిగణిస్తున్నట్లు అమెరికా పేర్కొంది. “అందువల్ల, వర్తించే చట్టాలకు అనుగుణంగా, యునైటెడ్ స్టేట్స్ కస్టమ్స్ భూభాగంలోకి దిగుమతి అయ్యే భారతీయ వస్తువులపై 25 శాతం అదనపు సుంకం విధించబడుతుంది” అని ఉత్తర్వులో స్పష్టం చేశారు.ఈ కొత్త సుంకాలు ఉత్తర్వుపై సంతకం చేసిన 21 రోజుల తర్వాత అమెరికాలోకి ప్రవేశించే అన్ని అర్హత కలిగిన భారతీయ వస్తువులపై అమల్లోకి వస్తాయి. అయితే, ఈ గడువుకు ముందే రవాణాలో ఉండి, సెప్టెంబర్ 17వ తేదీలోపు కస్టమ్స్ క్లియరెన్స్ పొందే సరుకులకు ఈ నిబంధనల నుంచి మినహాయింపు కల్పించారు. ఇప్పటికే ఉన్న సుంకాలను యథాతథంగా కొనసాగిస్తూ, ఈ కొత్త టారిఫ్‌లను అదనంగా విధించనున్నారు.ఈ ఉత్తర్వులకు లోబడి ఉన్న వస్తువులు కఠినమైన కస్టమ్స్ నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. వాటిని అమెరికాలోని విదేశీ వాణిజ్య జోన్లలో 'ప్రివిలేజ్డ్ ఫారిన్ స్టేటస్' కింద మాత్రమే అనుమతిస్తారు. మారుతున్న పరిస్థితులు, ప్రభావిత దేశాల ప్రతిచర్యలు లేదా రష్యా, భారత్ విధానాలలో గణనీయమైన మార్పుల ఆధారంగా ఈ ఉత్తర్వును సవరించే అధికారాన్ని ట్రంప్ తన వద్దే ఉంచుకున్నారు.

ఇదే సమయంలో, రష్యాతో ఇతర దేశాల చమురు వాణిజ్యాన్ని నిశితంగా గమనించాలని, అవసరమైతే ఇలాంటి చర్యలనే సిఫారసు చేయాలని వాణిజ్యం, విదేశాంగ, ట్రెజరీ వంటి కీలక విభాగాలను ట్రంప్ ఆదేశించారు.

# అమెరికా చర్యలు అన్యాయం.

అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.

రష్యా నుంచి భారత్ చమురు దిగుమతులను అమెరికా లక్ష్యంగా చేసుకుంది. ఈ వ్యవహారంపై మా వైఖరిని ఇప్పటికే స్పష్టం చేశాం. మార్కెట్ అంశాలపై ఆధారపడే మా దిగుమతులు ఉన్నాయి. 140 కోట్లమంది దేశ ప్రజల ఇంధన భద్రతను నిర్ధార్ధరించడం మా బాధ్యత. ఇతర అనేక దేశాలు తమ సొంత ప్రయోజనాల కోసం చర్యలు తీసుకుంటున్నప్పటికీ.. భారత్‌పై అదనపు సుంకాలను విధించాలని అమెరికా నిర్ణయించడం దురదృష్టకరం. ఈ చర్యలు అన్యాయం, అసమంజసమైనవని పునరుద్ఘాటిస్తున్నాం. మా జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అని భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు జరుపుతున్న భారత్‌పై మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విధించారు. దీంతో భారత్ నుంచి దిగుమతయ్యే ఉత్పత్తులపై 50 శాతం సుంకం వర్తించనుంది. ఈ మేరకు బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. రష్యా చమురు కొనుగోళ్ల విషయంలో అక్కసు వెళ్లగక్కుతున్న ట్రంప్.. 24 గంటల్లో భారత్‌పై భారీ టారిఫ్ వేస్తానని మంగళవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజా చర్యలు తీసుకున్నారు. ఇదిలావుంటే తాజా పరిణామంపై కాంగ్రెస్ స్పందించింది. నరేంద్ర మోదీ మిత్రుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మొత్తంగా 50 శాతం సుంకం విధించారని తెలిపింది. ట్రంప్ నిరంతరం మన దేశంపై చర్యలు తీసుకుంటు-న్నా.. ప్రధాని మోదీ మాత్రం కనీసం ఆయన పేరును కూడా ప్రస్తావించడం లేదంటూ విమర్శించింది. ఇప్పటి-కై-నా ప్రధాని మోదీ ధైర్యం చూపించాలని, ట్రంప్ చర్యలకు తగిన సమాధానం ఇవ్వాలని కోరుతూ 'ఎక్స్'లో పోస్టు పెట్టింది.

# ఏపీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా జేడీ శీలం, మస్తాన్ వలి...

**న్యూఢిల్లీ,ఆగస్టు 6 (రిపబ్లిక్ న్యూస్) :**

ఆంధ్రప్రదేశ్‌లో వరుస ఎన్నికల పరాజయాల తర్వాత పార్టీ బలోపేతంపై దృష్టి సారించిన కాంగ్రెస్ అధిష్ఠానం కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ)కి ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్లను నియమించింది. కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం, మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలీల ఏపీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా నియమిస్తూ బుధవారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది.

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈ నియామకాలకు ఆమోదం తెలిపినట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు మద్దతుగా క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలను వేగవంతం చేసేందుకు ఈ నియామకాలు జరిపినట్లు తెలుస్తోంది.

దీంతో పాటు 25 మంది సీనియర్ నేతలతో పొలిటికల్ అఫైర్స్ కమిటీ (పీఏసీ)ని కూడా ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి ఛైర్మన్‌గా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మాణికం ఠాగూర్ వ్యవహరించనున్నారు. ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, పీసీసీ మాజీ అధ్యక్షుడు ఎన్. రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు, కేంద్ర మాజీ మంత్రులు పళ్లంరాజు, చింతా మోహన్, జేడీ శీలం వంటి ప్రముఖులకు ఈ కమిటీలో సభ్యులుగా చోటు కల్పించారు. వీరితో పాటు కేవీపీ రామచంద్రరావు, కె.రాజు, మస్తాన్ వలీ, జీవీ హర్షకుమార్, ఎన్. తులసిరెడ్డి వంటి అనుభవజ్ఞులైన నేతలను కూడా కమిటీలో చేర్చారు.

# అభివృద్ధి బాటలో దూసుకుపోతున్న ఉలిందకొండ ఎంపీపీ రెగ్యులర్ స్కూల్

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 06(రిపబ్లిక్ న్యూస్)**
మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు P4 విధానాన్ని మొట్టమొదటిగా అమలు చేసినటువంటి విద్యా కమిటీ చైర్మన్ బొగ్గుల షేక్ షేక్షావలి ఉలిందకొండ ఎంపీపీ రెగ్యులర్ స్కూల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడానికి ప్రధానోపాధ్యాయులు బ్రహ్మయ్య ఆచారి గారితో సంప్రదించి ప్రతినెల ప్రతి క్లాస్లో 10 మంది విద్యార్థులకు రెగ్యులర్గా స్కూల్ కి వచ్చిన వారికి బహుమతులు ఇస్తూ అంతేకాకుండా విద్యార్థుల సౌకర్యార్థం స్టేజ్ దగ్గర సొంత నిధులతో షెడ్డు వేయించడం జరిగింది. ఇలాంటి చైర్మన్లు ఉండడం వలన ప్రతి స్కూల్ డెవలప్మెంట్ విషయంలో ఏ మాత్రం తగ్గకుండా చేసినందుకు ఎంఈఓ గారు శ్రీనివాసులు గారు స్కూల్ స్టాఫ్ సింగిల్ విండో చైర్మన్ గారు ఇవి రమణగారు చైర్మన్ క్లాస్మేట్స్ అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు షేక్షావలి మిత్రుడు విక్రమ్ మాట్లాడుతూ డబ్బు ఉండి కాకుండా ఎంత ఆర్థిక ఇబ్బంది ఉన్నా అనుకున్న పని సాధించడానికి



సహృదయంతో ఎన్ని కష్టాలు పడ్డాడు దగ్గర ఉండి చూసాము మా మిత్రులందరికీ ఇది ఆనందదాయకం అందరం కలిసి విద్యా కమిటీ చైర్మన్ ను ఘనంగా సత్కరించి ఇంకా ఈ స్కూల్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తారని కోరుతున్నాము
ఈ షెడ్డు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ 1 శ్రీనివాసులు గారు మరియు ఎంఈఓ 2 వనజ కుమారి మేడం గారు ఉలిందకొండ సింగిల్ విండో చైర్మన్ ఈవీ రమణ గారు పాల్గొని విద్యా కమిటీ చైర్మన్ షేక్షావలిను అభినందిస్తూ సన్మానించారు ఎంఈఓ శ్రీనివాసులు గారు మాట్లాడుతూ ఇలాంటి చైర్మన్ ల ప్రతి గ్రామంలో ఉన్న స్కూలును డెవలప్మెంట్ చేస్తే చాలా బాగుంటుంది అన్నారు అదేవిధంగా ఈ స్కూల్ కి ఆట స్థలం ఉంటే విద్యార్థుల మానసిక మరియు శారీరక వికాసానికి తోడ్పడుతుంది అని కోరగా ఈవి రమణ గారు ఈ విషయంపై ఎమ్మార్వో గారితో మాట్లాడి వీలైనంత త్వరలో విద్యార్థులకు ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేస్తానని వ్యాఖ్యానించారు అంతేకాకుండా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రహ్మయ్య ఆచారి గారు విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించి ఉదయం ఏడున్నర గంటలకే స్కూలుకు చేరుకొని ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తున్నారు. కావున వారికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా గుర్తించాలని ఎంఈఓ గార్లని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యా కమిటీ చైర్మన్ మిత్ర బృందం యుద్ధం శ్రీకాంత్ జి విక్రమ్ కుమార్ మధు కిరణ్ రాజేష్ మహేంద్ర అశోక్ హరికృష్ణ తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**డీఎస్పీలు వెంకటరమణ, అడ్లూరి రాములు -విద్యార్థులకు సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన సదస్సు**

**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 06 (రిపబ్లిక్ న్యూస్)** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ డి4సి డీఎస్పీ వెంకటరమణ, మెట్ పెల్లి డీఎస్పీ అడ్లూరి రాములు అన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం కోరుట్ల పట్టణంలోని పిబి గార్డెన్స్ లో డీఎస్పీ అడ్లూరి రాములు నేతృత్వంలో కోరుట్ల పోలీస్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 1,000 మంది విద్యార్థులకు సైబర్ క్రైమ్ ఎవర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. సైబర్ క్రైమ్ డి4సి డీఎస్పీ వెంకటరమణ, మెట్ పెల్లి డీఎస్పీ అడ్లూరి రాములు, కోరుట్ల ఎస్సై చిరంజీవి, సైబర్ క్రైమ్ ఎస్సైలు దినేష్, కృష్ణా విద్యార్థులకు ఓటీపీ ఫ్రాడ్స్, ఇన్స్టాగ్రామ్ ఫ్రెండ్స్, ఏపీకే లింక్స్, బ్యాంక్ లోన్ ఫ్రాడింగ్ తదితర సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ డి4సి డీఎస్పీ వెంకటరమణ, మెట్ పెల్లి డీఎస్పీ అడ్లూరి రాములు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పించారు. ప్రస్తుతం డిజిటల్ అరెస్ట్, జాబ్ ఫ్రాడ్, సైబర్ స్లేవరీ, ఏపికె ఫైల్ని ఉపయోగించి నకిలీ కస్టమర్ కేర్ మోసాలు, ఎక్కువగా జరుగుతున్నాయని వీటి పైన జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అదేవిధంగా వాట్సఅప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్








మీడియాను ఎక్కువ వాడుతున్నారు కాబట్టి, వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. సైబర్ నేరాల నియంత్రణలో ప్రజలు తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఆన్లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు. సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, వారి తల్లిదండ్రులకు, ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలన్నారు. వాట్సాప్, ఫేస్బుక్ వంటి సోషల్ మీడియాలో వచ్చే అనవసరమైన లింకులపై క్లిక్ చేయొద్దని సూచించారు. అటువంటి లింకులు వచ్చినప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియాలో అనవసరమైన ప్రకటనలతో సైబర్ నేరగాళ్లు లింకులు పంపి అనేక నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఒకవేళ సైబర్ నేరగాళ్ల బారిన పడితే తక్షణమే ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. డిజిటల్ అరెస్ట్ ల పేరుతో కొందరు సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని, అసలు డిజిటల్ అరెస్టులు అనేవి వుండవని, ప్రజలు మోసపోవద్దని సూచించారు. జిల్లా పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ నేరాల పట్ల కళాప్రదర్శనలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం కోరుట్ల ట్రస్మా ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ డి4సి డీఎస్పీ వెంకటరమణ, మెట్ పెల్లి డీఎస్పీ అడ్లూరి రాములు, సైబర్ క్రైమ్ ఎస్సైలు దినేష్, కృష్ణా, కిశోర్ కుమార్, కోరుట్ల ఎస్సై చిరంజీవిలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డి4సి డీఎస్పీ వెంకటరమణ, మెట్ పెల్లి డీఎస్పీ అడ్లూరి రాములు, కోరుట్ల ఎస్సై చిరంజీవి, సైబర్ క్రైమ్ ఎస్సైలు దినేష్, కృష్ణా, కిశోర్ కుమార్, కోరుట్ల ట్రస్మా అధ్యక్షులు ఎం.ఏ.బారి, తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు బండి మహదేవ్, చౌకి రమేష్, కుడేల రాజేంద్ర ప్రసాద్, పిఆర్ బియం కళాశాల కరస్పాండెంట్ పొతని ప్రవీణ్ కుమార్, తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సచివాలయం, ట్యాంక్ బండ్ ల పై ప్రొ. జయశంకర్ విగ్రహం ఏర్పాటు చేయాలి

**- బీసీ న్యాయవాదుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కూర్మాచలం ఉమా మహేష్**

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 06 ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎస్.కే. ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల వద్ద బీసీ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ప్రొ. జయశంకర్ 91వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షుడు కూర్మాచలం ఉమా మహేష్ మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత ప్రొ. జయశంకర్ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలని కోరారు. భవిష్యత్ తరాలకు జయశంకర్ సార్ జీవిత చరిత్ర తెలిసేలా రాష్ట్ర ప్రభుత్వం ఆయన జీవిత చరిత్రను పుస్తకాల్లో పాఠ్యాంశంగా చేర్చాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం జయశంకర్ సార్ పేరిట ఒక పథకాన్ని ప్రవేశపెట్టి విద్యారంగ అభివృద్ధికి, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు చేయూత అందించాలని, నిరుద్యోగ యువతకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. గత ప్రభుత్వం జయశంకర్ సార్ కి సరైన గౌరవం అందించలేదని., ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర సచివాలయంలో, ట్యాంక్ బండ్ పై జయశంకర్ సార్ విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు ప్రహ్లాద శ్రీనివాస్ ( అభి) , కండెల మహేష్, పవన్, స్వామి, జగన్నాథ్, తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ పూర్వ గ్రంథాలయానికి ప్రొఫెసర్ జయశంకర్ గ్రంథాలయంగా నామకరణం..

**టిపిసిసి సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్**

**కోరుట్ల నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 6 (రిపబ్లిక్ న్యూస్ )**
మెట్పల్లి పట్టణంలోని పాత అంగడి బజారుకు సమీపంలో ఉన్న పూర్వ గ్రంథాలయానికి ప్రొఫెసర్ జయశంకర్ గ్రంథాలయంగా నామకరణం చేసినట్లు టీపీసీసీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ తెలిపారు. బుధవారం ఆయన మెట్పల్లిలోని స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. పూర్వం గ్రామీణ గ్రంథాలయాలలో పుస్తక పఠనం చేసి చైతన్యం చెందిన మన పూర్వీకులు తొలి దశ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. అప్పటి తరానికి చెందిన ప్రొఫెసర్ జయశంకర్.. విద్యార్థులు, కవులు, కళాకారులు, మేధావులను కూడగట్టి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో కీలక పాత్ర పోషించారని, నేడు ఆయన త్యాగానికి ప్రతీక గా ఆయన గౌరవార్థం గ్రంథాలయానికి ఆయన పేరును పెట్టినట్లు విజయ్ ఆజాద్ తెలిపారు



# తల్లి పాలతో పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుంది

**కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 06 (రిపబ్లిక్ న్యూస్)** తల్లిపాలతో పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, ప్రసవించిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు అందించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం కోరుట్ల పట్టణంలోని భీముని దుబ్బ అంగన్వాడి సెంటర్లో లో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ తల్లిపాలతో పిల్లలలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి, డాక్టర్ శృతిలయ, ఏఎన్ఎం విజయలక్ష్మి, శిరీష, అంగన్ వాడీ టీచర్లు శీలం హిమగిరి, అన్నం లక్ష్మి, పి పద్మ, రెంజర్ల రాజమణి, సిహెచ్ అరుణ, ఏ.ప్రేమలతా, సిహెచ్ పుష్పలత, పి.రమాదేవి, వి.అనసూయ, ఆశా వర్కర్లు, అన్నపూర్ణ, శారద, జ్యోతి, తల్లులు, పిల్లలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం: సంగారెడ్డి ఎమ్మెల్యే



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 07రిపబ్లిక్ న్యూస్**
ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లామని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి బుధవారం పూలమాలవేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జయశంకర్ కృషి చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీడీసీ మాజీ చైర్మన్ బుచ్చిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు

# నేర నియంత్రణ కు పటిష్ట చర్యలు

**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 6)** జిల్లాలోని పోలీసులు, విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. అసాంఘిక కార్యకలాపాలు పూర్తిగా జిల్లాలో రూపుమాపే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో నేర నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టారు.జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పాత నేరస్తులపై ప్రత్యేక దృష్టి సారించారు. అక్రమ రవాణాకు, గంజాయి, మద్యం, మత్తు పదార్థాలు అరికట్టే దిశగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేస్తున్నారు. బ్యాంకులు ఏటీఎం కేంద్రాల వద్ద పోలీసులు భద్రతను పటిష్టం చేశారు.

# పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తప్పవు

**- అనధికార నిర్మాణాలు, ఆక్రమణలపై ఉపేక్షించొద్దు**
**- సి - డి వేస్ట్ మేనేజ్మెంట్ పకడ్బందీగా నిర్వహించాలి**
**- నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 06(రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపడుతుంది, ఇక అనధికార నిర్మాణాలు, ఆక్రమణలపై కొరడా ఝులిపించాలి, పట్టణ ప్రణాళిక అధికారులు, కార్యదర్శులు నిర్లక్ష్యం వీడి క్షేత్రస్థాయిలో పర్యటించాలి' అంటూ నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ హెచ్చరించారు. పద్ధతి మార్చుకోకపోతే, ఆశించిన స్థాయిలో ఫలితాలు లేకపోతే వివరణలు తీసుకునే పద్ధతి ఇక ఉండబోదని, కఠిన చర్యలు తీసుకోక తప్పదని కమిషనర్ స్పష్టం చేశారు. బుధవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పట్టణ ప్రణాళిక అధికారులు, ప్లానింగ్ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మునుపటిలా పనిచేస్తామంటే కుదరదు, కచ్చితంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూనే ఉండాలని తేల్చి చెప్పారు. అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలను ఉపేక్షించొద్దని, వాటిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్కి ఇబ్బంది కలిగించే ఆక్రమణలను తొలగించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. భవన నిర్మాణ వ్యర్థాల సేకరణకు నూతనంగా తీసుకొచ్చిన విధానాన్ని ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని, సి %డ% డి వ్యర్థాల సేకరణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక నెంబర్లు 08518-221847 లేదా ?౦91-9100030250? ప్రచారం కల్పించాలని సూచించారు. అనధికార లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకాన్ని యజమానులు వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.



# పెన్షనర్స్ పిఆర్సి, డిఏ కోసం నిరంతర పోరాటం కొనసాగుతుంది

**-రాష్ట్ర అధ్యక్షులు వినోద్ కుమార్**

**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 06 (రిపబ్లిక్ న్యూస్)**
జీవితమంతా ప్రభుత్వ ఉద్యోగిగా ఆనందంగా సేవలు నిర్వహించి, ఎంతోమంది ఉన్నత శిఖరాలకు చేరేందుకు అవిశ్రాంత పోరాటం చేసి ఉద్యోగ విరమణ చేసిన వారికి ప్రభుత్వం ఎలాంటి ఆటంకాలు లేకుండా పెన్షన్ పిఆర్సి, డిఏలు అందించాల్సి ఉండగా వృద్ధులపై కనికరం లేకుండా ఇబ్బంది పెట్టడం సరికాదని రాష్ట్ర అధ్యక్షులు వినోద్ కుమార్ స్పష్టం చేశారు. బుధవారం కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్ లో గల పెన్షనర్స్ భవన్ లో తెలంగాణ ఎంప్లాయిస్, టీచర్స్ అసోసియేషన్ ఉద్యోగులచే రాష్ట్ర అధ్యక్షులు వినోద్ కుమార్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ట్రెటా విశ్రాంత ఉద్యోగులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులు మాట్లాడుతూ నగదు రహిత వైద్యం అందించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని, ఇట్టి విషయమై దృష్టి సారించాలని రాష్ట్ర అధ్యక్షులకు సూచించారు. విశ్రాంత ఉద్యోగుల హక్కుల రక్షణ కోసం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు రవిశంకర్, రాజేశ్వరరావు, కిషన్, కాంతారావు, మాణిక్యం, రాజేంద్రప్రసాద్, ధనుంజయ, వేణుగోపాల్, శ్రీనివాస్, నరసింగరావు, రాఘవాచారి, హరి మోహన్ తదితరులున్నారు.



# కోరుట్లలో "హర్ ఘర్ తిరంగా" జిల్లా కార్యశాల



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 06 (రిపబ్లిక్ న్యూస్)** భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ పద్మశాలి సంఘం భవనంలో బుధవారం "హర్ గర్ తిరంగ" యాత్ర జిల్లా కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు డా.రాచకొండ యాదగిరి బాబు, కార్యక్రమ జిల్లా కన్వీనర్, ఓబీసీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ లు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట యోధులకు నివాళులర్పిస్తూ దేశభక్తిని వెలికితీసేలా భారత ప్రభుత్వం పిలుపునిచ్చిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ ప్రతి గ్రామంలో, ప్రతి బూతులో నిర్వహించాలని కోరారు, స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఇంటి మీద త్రివర్ణ పతాకాలను ఎగర వేయడమే కాకుండా, దేశభక్తి గర్వాన్ని ప్రజల్లో నింపేలా, ఒక సందేశం ఇవ్వడమే ఈ కార్యక్రమ లక్ష్యమని, ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా తిరంగా యాత్రలు, పతాకాల పంపిణీ, సంభాషణలు, ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. భారతీయత, దేశభక్తి భావనలను ప్రతీ ఇంటికీ చేర్చడం, ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగర వేసేలా ప్రజలను ప్రేరేపించడం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కోరుట్ల పట్టణ శాఖ అధ్యక్షులు బింగి వెంకటేష్, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్, నరేందర్ రెడ్డి, దొణికెల నవీన్, భాగ్యలక్ష్మి, సుధవేణి మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యల నవీన్, ఎర్ర రాజేందర్, సీనియర్ నాయకులు తిరుమల వాసు, ధనుంజయ్, కంతం ఉదయ్, తాహిర్, వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, బీజేపీ, బిజెవైయం రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

## -డిఆర్ఓ మలోలా



**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 06 (రిపబ్లిక్ న్యూస్):** పంచాయితీ మరియు మునిసిపాలిటీ పరిధిలో ఉన్న నీటి వనరుల ఆక్రమణలను గుర్తించి ప్రభుత్వ నిబంధనల మేరకు అట్టివారిపై నోటీసులు జారీ చేసి తొలగించే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ మలోలా సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని మినీకాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి నిఘా కమిటీ (వాచ్ డాగ్ కమిటీ) సమావేశాన్ని డిఆర్ఓ నిర్వహించి పలు ఆదేశాలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ... పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, నీటి వనరులు, ట్యాంక్ బెడ్స్ లో ఉన్న ఆక్రమణలను అర్బన్ ప్రాంతంలో మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు సమన్వయంతో ఒక బృందంగా క్షేత్రస్థాయిలో వెళ్లి అక్కడ ఉన్న వాస్తవ స్థితి గతులను పరిశీలన చేసి ఆక్రమణలను గుర్తించి వాటిని తొలగించాలని, నీరు సాఫీగా వెళ్లేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.386 ప్రకారం ఇంతకు ముందు ఎన్ని చెరువులు, నీటి వనరులు ఆక్రమించారు, వాటిలో ఎన్ని ఆక్రమణలు తొలగించారు, తదితర అంశాలకు సంబంధించి ఈ సందర్భంగా సమీక్షించారు. వచ్చే సమావేశంలో ఈ అంశాలలో పురోగతిని సాధించాలని జిల్లా రెవెన్యూ అధికారితెలిపారు. ఆక్రమణలను గుర్తించి వాటిని వారంలోగా తొలగించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్సీ విశ్వనాథరెడ్డి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, పంచాయతీరాజ్, టౌన్ ప్లానింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.ద

# ప్రభుత్వం విద్యార్థుల పాలిట శాపంగా ఇచ్చిన జిఓ ని రద్దు చేయాలి

## ప్రభుత్వ విద్యను నీరుగార్చడమే మంత్రి లోకేష్ లక్ష్యం!

### అంబేద్కర్ విగ్రహం ముందు మోకాళ్ళ మీద కూర్చొని నిరసన -చంద్రశేఖర్ యాదవ్




**అనంతపురం జిల్లా పరిషత్, ఆగస్ట్ 06(రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం నగరంలో జడ్పీ కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహం ఎదుట వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం విడుదల చేసిన జీవో ఆర్ సి. ఎన్ ఓ 30/67/2025 (01-08-2025) ని రద్దు చేయాలని నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పత్రికా విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం లేదని రెడ్ బుక్ పాలన, ఎల్లో బుక్ ఎడ్యుకేషన్ పాలసీ నడుస్తుందన్నారు. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు బయటకి వస్తాయన్న భయంతోనే ప్రభుత్వ పాఠశాల్లోకి ఎవ్వరూ వెళ్ళకూడదనే జీవోని రిలీజ్ చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అద్భుతంగా పరిపాలిస్తే విద్యార్థులని విద్యార్థి నాయకులు గానీ, ప్రజా సంఘాల నాయకులు గాని కలవకూడదన్న జీవోని ఎందుకు తెచ్చారని ప్రశ్నించారు. ప్రభుత్వ విద్యను నీరుగార్చడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమని దుయ్యబట్టారు. రాష్ట్రములో జైలులో ఉన్న ఖైదీలను కలవడానికి వెసులుబాటు ఉన్నది గానీ చదువుకునే విద్యార్థులు కలవడానికి అవకాశం లేకుండా చేసిన ఘనత దేశ వ్యాప్తంగా ఒక్క ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని మండిపడ్డారు. ఎల్లో బుక్ రూల్స్ తో విద్యా వ్యవస్థ పూర్తిగా గాడి తప్పిందన్నారు. తక్షణమే జీవో ని రద్దు చేయాలని గతంలో జనసేన అధినేతగా పవన్ కళ్యాణ్ గారు స్కూల్ కి వెళ్ళిన సందర్భాన్ని మరిచిపోయారని తెలిపారు. ప్రస్తుతం జీవో మీద మాట్లాడకుండా మౌన దీక్ష ఎందుకు చేస్తున్నారని విద్యార్థుల పక్షపాతిగా పవన్ కళ్యాణ్ ప్రశ్నించాలని కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. నగర అధ్యక్షులు కైలాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ ... వైయస్సార్ విద్యార్థి విభాగం నాయకులు హాస్టల్లో సందర్శన కార్యక్రమం చేపట్టినప్పుడు విద్యార్థుల సమస్యలు బయటకి వచ్చాయన్నారు. ఇంకా అనేక సమస్యలు బయటికి వస్తాయనే కూటమి ప్రభుత్వం భయపడి జీవోని రిలీజ్ చేసిందన్నారు. ప్రభుత్వ విద్యావిధానం అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి కానీ కార్పొరేట్ విద్యాసంస్థల అభివృద్ధి లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ పనిచేస్తున్నారని విమర్శించారు. సంవత్సర కాలంలో విద్యావ్యవస్థ పూర్తిగా నాశనం అయిపోయిందన్నారు. రెడ్ బుక్ మీద పెట్టిన దృష్టి పిల్లల బుక్కులు మీద పెట్టలేదన్నారు. తక్షణమే జీవోని రద్దు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి గంగ శివుడు యాదవ్, నగర కార్యదర్శులు ఫయాజ్,పులి కార్తికేయ, రోహిత్, ఆదిల్, జిలాన్, నరేందర్ రెడ్డి, సతీష్, నాగేంద్ర నాయకులు షెక్షదాదు, వంశీ నాయుడు, సుభహాన్, ఆఫ్రిద్, ఇమ్రాన్,షాహిద్,శివ, సాయి,రవి, పూజ విగ్నేష్, సురేంద్ర, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిపిఐ నాయకులు శివన్న మృతి పార్టీకి తీరని లోటు



**అనంతపురం ఉరవకొండ,ఆగస్టు 06 (రిపబ్లిక్ న్యూస్):** నియోజకవర్గం సీనియర్ సిపిఐ నాయకులు కామ్రేడ్ హెూతుర్ శివన్న (73) బుధవారం మధ్యాహ్నం అనారోగ్యంతో ఉరవకొండలో మృతి చెందారు. శివన్న మృతి సిపిఐకి తీరని లోటని అన్నారు. అనంతరం

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు పాళ్యము నారాయణస్వామి,చిరుతల మల్లికార్జున, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. డి. సంజీవయ్య, జె. రాజారెడ్డి, ఎన్,శ్రీరాములు, సిపిఐ సీనియర్ నాయకులు పెద్దవడుగూరు సూర్యనారాయణ రెడ్డిలు తీవ్ర సంతానము తెలిపారు. ఈ సందర్భంగా నారాయణస్వామి, మల్లికార్జున లు మాట్లాడుతూ తాను నమ్మిన సిద్ధాంతాల కోసం అహర్నిశలు సిపిఐ బలోపేతం కోసం కృషి చేశారని జిల్లా, రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ ఏ పిలుపునిచ్చినా క్రమం తప్పకుండా పార్టీ అడుగు జాడల్లో నడిచాడు వారు పేర్కొన్నారు. ఆయన పేదల పక్షపాతిగా కమ్యూనిస్టు పార్టీలో చురుకైన పాత్ర పోషించారు. గతంలో ఏఐవైఎఫ్, రైతు సంఘం రాష్ట్ర నాయకులుగా కూడా అనేక సంవత్సరాలు పనిచేశారన్నారు. శివన్న కుటుంబానికి సానుభూతి తెలిపారు.

# నేటి నుంచి ఆర్ డి టి క్రికెట్ స్టేడియం వద్ద పండమేరు పాత బ్రిడ్జిపై రాకపోకలు ప్రారంభం

**బ్రిడ్జ్ బేరింగులు దెబ్బ తినడం వల్ల 8 నెలలుగా ఆగిన రాకపోకలు -ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో 3నెలల్లో పనులు పూర్తి**





**అనంతపురం రాప్తాడు, ఆగస్టు 06 (రిపబ్లిక్ న్యూస్):** నగరం టీవీ టవర్ సమీపంలో ఆర్ డి టి క్రికెట్ స్టేడియం దగ్గర ఉన్న పండమేరు పాత బ్రిడ్జిపై నేటి నుంచి రాకపోకలు పునః ప్రారంభం కానున్నాయి. గత ఏడాది అక్టోబర్ మాసంలో భారీ వర్షాలు కురవడం వల్ల.. వంకలో భారీగా నీరు ప్రవహించింది. బ్రిడ్జిని తాకుతూ నీరు రావడంతో బేరింగులు దెబ్బతిన్నాయి. అప్పట్లో ఎమ్మెల్యే పరిటాల సునీత ఈ బ్రిడ్జిని ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. బ్రిడ్జ్ బేరింగ్ లు దెబ్బ తినడం వల్ల రాకపోకలు కొనసాగించడం ప్రమాదకరమని హెచ్చరించారు. దీంతో పక్కనే ఉన్న కొత్త బ్రిడ్జిపై వన్ వే లో రాకపోకులకు అంతరాయం లేకుండా చూడాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. పాత వంతెన మరమ్మతుల కోసం కోటి రూపాయలు అంచనాతో ప్రతిపాదనలను కేంద్ర రవాణా మరియు రహదారుల శాఖ వారికి అధికారులు పంపారు. కేంద్ర ప్రభుత్వంతో ఎమ్మెల్యే సునీత మాట్లాడి ఈ ఏడాది మార్చి 27న ఆమోదించేలా చేశారు. టెండర్ల ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ఏప్రిల్ 29న ముంబైకి చెందిన టెక్ ఫాస్ట్ రీబిల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి పనులు అప్పజెప్పారు. 85 లక్షల వ్యయంతో ఆరు నెలల కాలపరిమితిలోగా పాత వంతెన పనులను పునరుద్ధరించాలన్నారు. ఎన్.హెచ్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో కేవలం మూడు నెలల కాల పరిమితిలోనే పూర్తి చేసేలా ఎమ్మెల్యే పరిటాల సునీత పర్యవేక్షించారు. స్వయంగా బ్రిడ్జిని సందర్శించి అధికారులపై ఒత్తిడి చేశారు. దాదాపు 8 నెలలుగా వన్ వే మార్గంలో బ్రిడ్జి మీద రాకపోకలు సాగుతున్నాయి. దీనివల్ల పలుసార్లు ట్రాఫిక్ సమస్య కూడా ఏర్పడింది. ఎమ్మెల్యే పరిటాల సునీత కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఇటీవల ఇదే మార్గంలో పైప్ లైన్ మరమ్మతులు కారణంగా రెండు రోజులు వాహనాల రాకపోకలు ఆగాయి. ఆ సమయంలో కూడా అధికారులతో మాట్లాడి బ్రిడ్జిని మరోసారి ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించి రాకపోకలు ప్రారంభించే విధంగా చూడాలన్నారు. ఈ నేపథ్యంలో గురువారం నుంచి పాత బ్రిడ్జిపై రాకపోకలు పునః ప్రారంభం కానున్నాయి. ఇన్ని రోజులు ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బంది కలిగిందని.. అయితే బ్రిడ్జి భద్రత దృష్ట్యానే రాకపోకలు ఆపినట్లు ఎమ్మెల్యే సునీత తెలిపారు. ఇక నుంచి యధావిధిగా రాకపోకలు కొనసాగుతాయని ఆమె ప్రజలకు తెలిపారు.

# తెల్లగుంట మాల పల్లె బాధితులుకి అండగా, "మరో న్యాయ పోరుకి సిద్ధం"

**: డాక్టర్ దాసరి చెన్నకేశవులు గారు రాష్ట్ర ఆర్. పి. ఐ అధ్యక్షులు**

Your complaint has been received on 06/08/2025 by National Human Rights Commission through HRCNet portal vide diary No. 18740/IN/2025.-HRCNET Team,NHRC




**నెల్లూరు 6 జులై ( రిపబ్లిక్ న్యూస్ )** నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం బోగోలు మండలం తెల్లగుంట గ్రామం లో జరిగిన మాల పల్లె పై మూకుమ్మడి దాడి ఘటన మీద " జాతీయ మానవ హక్కుల కమిషన్ " కు డాక్టర్ దాసరి చెన్నకేశవులు గారు రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు ఫిర్యాదు చేసారు , కావలి డిప్యూటీ సూపరిడెంటెంట్ ఆఫ్ పోలీస్‌గారిని ప్రధాన ముద్దాయిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ గారిని , స్టేషన్ ఇంచార్జి గారిని, మరియు కావలి శాసన సభ్యులవారిని తదుపరి ముద్దాయిలుగా పిర్యాదులో చేర్చడం జరిగింది. వీరందరు ఉద్దేశ్య పూర్వకంగా పక్కా ప్రణాళిక తో యాదవుల తో మాల పల్లె మీద దాడి చేయించారు అని ఫిర్యాదులొ పేర్కొనడం జరిగింది అని డాక్టర్ దాసరి చెన్నకేశవులు మీడియా తో తెలిపారు!

# కె.వి.ఆర్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ లాలప్ప అక్రమాలు పై విజిలెన్స్ దాడులు చేయ్యాలని విజిలెన్స్ సిఐ వినతి పత్రం

**.. అవినీతి చేసిన ఫీజులను రికవరీ చేసి కాలేజ్ అకౌంట్ లో జమ చేయాలి.**



**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 0 6 (రిపబ్లిక్ న్యూస్)** యూత్ కాంగ్రెస్, ప్రోగ్రెసివ్ స్టూడెంట్ అసోసియేషన్, సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్,అంబేద్కర్ అసోసియేషన్, డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ సంఘాలు నేడు విజిలెన్స్ సిఐ వారికి ఆయన చేసిన అవినీతి ఆధారాలతో వినతి పత్రం ఇవ్వటం జరిగింది.

ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేందర్ నాయుడు, సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శివప్రసాద్ గౌడ్, అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మధు కృష్ణ, ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాజు, డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు పాల్గొని మాట్లాడుతూ..13 సంవత్సరాల నుండి విద్యార్థుల స్పెషల్ ఫీజులు మరియు అక్యుములేషన్ సొమ్మును స్వాహా చేసిన కెవిఆర్ ప్రిన్సిపల్ లాలప్ప పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి. అడ్మిషన్లు నిర్వహించకూడదని కరోనా నిబంధన ఉన్నప్పటికీ అతనికి అనంతపురం ట్రాన్స్ఫర్ ప్రొసీడింగ్స్ వచ్చినప్పటికీ సంబంధం లేకుండా అడ్మిషన్ ప్రక్రియ చేపట్టి స్పెషల్ ఫీజులు వసూలు చేసినటువంటి ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి. విద్యార్థులతో ఫీజులు కట్టించుకుని ఇచ్చిన ఫేక్ క్యాష్ వోచర్స్ ఆధారాలు పెట్టడం జరిగింది.

ఃః విద్యార్థులు పేర్లు లేకుండా కేవలం సంఖ్య మాత్రమే చూపిస్తూ అది కూడా కెవిఆర్ కాలేజ్ విద్యార్థులు అయితే అనంతపురం జూనియర్ కాలేజ్ సీలు వేసి విద్యార్థుల సంఖ్యను చూపించి స్వాహా చేసుకుని సంవత్సరం పాటు ఫీజులు కట్టలేకపోయారు తర్వాత ఎఫ్ఎసిగా వచ్చిన ప్రిన్సిపల్ మల్లికార్జున అనుమతి లేకుండా ,విద్యార్థుల పేర్లు లేకుండా ఫీజులు కట్టానని ఆయనకు ఇష్టం వచ్చినట్లు వ్యవహరించడం జరిగింది.ఃః విద్యార్థులకు రిఫండ్ చేసేటువంటి విషయంలో చెక్కులు లక్షల్లో డ్రా చేసి విద్యార్థుల సంతకాలను ఫేక్ సంతకాలు చేసి డబ్బులను స్వాహా చేశారు.ఃః ఆర్జెడి ఉన్నత అధికారి జరిపిన ఎంక్వయిరీ రిపోర్టులో అడ్మిషన్ ప్రక్రియ చేయడం తప్పు మరియు ఒక్కొక్క విద్యార్థినుండి 100 రూపాయలు వసూలు చేయడం తప్పు అని తెలిసిన ఆయనను ప్రిన్సిపల్ గా ఎందుకు తొలగించలేదు.ఃః వాచ్మెన్ మరియు స్వీపర్ శాలరీలకు సంబంధించి క్యాష్ పేమెంట్ ఓచర్ రిసిప్ట్ లో చేసిన ఫోర్జరీ సంతకాలపై క్యాష్ పేమెంట్ ఓచర్లపై ఎందుకు ఒక మనిషి రెండు విధాలుగా సంతకాలు చేయించారు ఆధారం ప్రెస్ కి ఇవ్వటం జరిగింది.

ఃః2013 సంవత్సరం నుండి అనంతపురం కి బదిలీ అయిన సమయానికి కాలేజ్ అకౌంట్లో ఉన్న అక్యులేషన్ ఫండ్ పై విచారణ జరిపించాలి..ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ గారు లాలప్ప గారు చేసిన అవినీతిని ప్రోత్సహించి ఆయన్ని వెనక్కి వేసుకు రావడం చాలా దారుణం.రాజకీయాలను అడ్డం పెట్టుకొని ప్రశ్నించే వారిని వివిధ రూపాల్లో ఇబ్బందులు పెడుతూ అందిన కాటికి దోచుకున్న సొమ్మును రికవరీ చేయాలని , కాలేజీ అకౌంట్ లో వేసి విద్యార్థులు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో కలిసి వచ్చే విద్యార్థి ,యువజన, ప్రజా సంఘాలతో పాటు పార్టీలను కలుపుకొని దశలవారీగా ఆయన అవినీతి అక్రమాల పైన మరియు ఆయనని ఆ పదవుల నుండి తొలగించే వరకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం.

ఈ కార్యక్రమంలో విద్యార్థి , యువజన సంఘాల నాయకులు హరి, కృష్ణ, బోస్, రవి, మురళి, వినోద్, అంజి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు పై రివ్యూ మీటింగ్:



**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 6 (రిపబ్లిక్ న్యూస్)** జి.కబర్ధి, చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు వారి సూచనల మేరకు బి. లీలా వెంకట శేషాద్రి, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు వారు కర్నూలు కోర్టు కాంపౌండ్ లో న్యాయ సేవా సదన్ నందు "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు పై రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు, చట్టపరమైన సలహాలు, జైలు విజిట్లు, కేసుల వివరాలు మరియు పరిష్కారము మొదలగు అంశాలను వివరించారు. అలాగే ఎన్ని కేసెస్ లలో బెల్స్ మంజూరు చేశారో కేసుల యొక్క స్థితిగతులను తెలుసుకొని వాటిని ఏ విధంగా త్వరిత గతిన పరిష్కరించాలో అనే దానిపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శివరాం, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఏ. సులోచన పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాల ఉతర్వుల జారీ

## జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ



**అనంతపురం జిల్లా పరిషత్, ఆగస్టు 06 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్యంలో పనిచేస్తూ అకాల మరణం చెందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు, కారుణ్య నియామకాలు అందించడంలో భాగంగా, అర్హత కలిగిన పదమూడు (13) మందికి జూనియర్ సహాయకులుగా ఉద్యోగాలను కల్పిస్తూ, వారికి నియామక ఉతర్వులను ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ జిల్లా పరిషత్ కార్యాలయంలోని వారి చాంబర్ నందు అందజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ స్పందిస్తూ... జడ్పీ పాలకవర్గం, అధికార యంత్రాంగం ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీఠ వేస్తున్నారని, ఇందులో భాగంగానే జిల్లా ప్రజా పరిషత్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున కారుణ్య నియామకాలు, పదోన్నతులను కల్పిస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఇదేవిధంగా ఉద్యోగులకు, వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శివ శంకర్, ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంకట సుబ్బయ్య, ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.





# సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మహిళలే పెట్రోల్ బంక్ నిర్వహించడం అభినందనీయం జిల్లా కలెక్టర్

**మహిళలే పెట్రోల్ బంక్ నిర్వహించడం గర్వకారణమని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు**






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 07రిపబ్లిక్ న్యూస్**సంగారెడ్డి బైపాస్ రహదారిలోని మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంకును మంగళవారం పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యతలో రాజీ పడవద్దని సూచించారు. అమ్మకాలు పెరిగేలా ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డిఓ సూర్యరావు పాల్గొన్నారు.

# హెచ్.పీ గ్యాస్ ధర రూ..887 మాత్రమే

## శాంతిపురం మండల ప్రజలు మేలుకోవాలి : ఎమ్మార్వో శివయ్యసూచన

**శాంతిపురం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 5**




శాంతిపురం మండలం లో రోజు రోజుకి చాలా అధ్వానంగా మారుతున్న రాళ్ళబుదుగురు హెచ్.పీ గ్యాస్ సిలిండర్ సప్లై , శాంతిపురం మండలంలో చాలావరకు వేల సంఖ్యలో హెచ్ పి గ్యాస్ వినియోగదారులు ఉన్నారు, ఈ వినియోగదారులకు హెచ్.పీ గ్యాస్ సరిగా సప్లై అందించడం లేదని వినియోగదాలు వాపోతున్నారు దీనిపై ప్రజలు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, అయితే సిలిండర్ల రేట్లు కూడా డెలివరీ చార్జీలతో కలిపి ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నారు ,కంప్లైంట్ ఇచ్చిన వారిని గ్యాస్ ఏజెన్సీ వాళ్ళు బెదిరింపులకు పాల్పడుతున్నారు, 63 రూపాయల వరకు వసూలు అధికంగా వసూలు చేస్తున్నారు ,అడిషనల్ గా దీనిపై అధికారులకు కూడా చర్యలు తీసుకోవడం లేదు అని కొంతమంది కి తాసిల్దార్ కు కంప్లైంట్ ఇచ్చిన కూడా ఏజెన్సీ స్పందించుకోవడంతో వీఆర్వో బాబు స్పందించి హెచ్.పీ గ్యాస్ ధర 887 రూపాయలకే సిలిండర్లు సప్లై చేస్తున్నట్టుగా స్టేట్మెంట్ ఇచ్చారు, శాంతి పురం మండలంలో రాళ్లబుధుగురు నుండి లేదా సబ్ సెంటర్ నుండి 20 కిలోమీటర్ల దూరంలో చార్జీలు పడవని శాంతిపురం మండలం ఎమ్మార్వో తెలిపారు, ప్రజలు ఇకనైనా మేలుకోవాలని ఏజెన్సీ వాళ్ళు చాలా వరకు ప్రజలను మోసం చేస్తూ పెద్ద దందా నడుపుతున్నట్టుగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నానీ దీనిపై ఉన్నతాధికారులు చిత్తూరు జిల్లా కలెక్టర్. ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, కడ పిడి మొదలగు వారు అందరూ స్పందించి దీనిపై విచారణ జరిపి ప్రజలకు న్యాయం చేయాలని శాంతిపురం మండల ప్రజలు కోరుతున్నారు

## తహసిల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన దళిత సంఘం నాయకులు

**పుంగనూరు ప్రతినిధి, 06 ఆగస్టు (రిపబ్లిక్ న్యూస్)**



చౌడేపల్లి మండలంలోని దళిత సంఘ నాయకులు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ ప్రతి నెల ఆఖరి శనివారం లేదా ప్రతి నెల 30వ తేదీ జరిపించాలని తహసిల్దార్ పార్వతి గారికి వినతిపత్రం అందజేశారు. తహసిల్దార్ గారు సానుకూలంగా స్పందిస్తూ చిత్తూరు జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు డిప్యూటీ డైరెక్టర్ ఎస్సీ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఉత్తర్వులు మేరకు జరిపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ రెడ్డప్ప గారు, బహుజన సేవా సమితి చౌడేపల్లి కార్యదర్శులు కృష్ణమూర్తి, పొదలపల్లి రమణ, గంగాధర, కాటిపేరి గోవిందు పందిళ్ళపల్లి మణి, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రామ కుప్పం,జీడిగుట్ల గ్రామం లో తాగునీటి సమస్య

**రామకుప్పం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 5**

దళిత మాదిగ కుటుంబాలు నివసిస్తున్న జీడిగుట్ల గ్రామంలో త్రాగడానికి నీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు

రామకుప్ప మండలం చెల్లిగానిపల్లి గ్రామ పంచాయతీకి చెందిన జీడిగుట్ల గ్రామంలో సుమారు దళిత మాదిగ కులానికి చెందిన ఏడు కుటుంబాలు నివసిస్తున్నాయి సుమారు మూడు నెలల నుండి త్రాగడానికి నీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నాము. సుమారు 20 సంవత్సరాలు మునుపు నీటి నిల్వ ఓవర్ ట్యాంకును వీకోట మండలం కు సంబంధించిన స్థలంలో నిర్మించినారు. కానీ రామకుప్పం మండలం బైపా రెడ్లపల్లి గ్రామ పంచాయతీ కి సంబంధించిన స్థలంలో వీకోట మండలం కు సంబంధించిన కొంగాటం పంచాయతీ వారు బోరు వేశారు కానీ అప్పుడు ఉన్న అధికారులు మరియు నాయకులు ఆ నీటిని ఇరువర్గాలు



ఉపయోగించుకోవచ్చునని అప్పుడే చెప్పడం జరిగింది. కానీ ఓవర్ ట్యాంక్ ఉన్న స్థలంలో మామిడికాయల మండిల నిర్మాణం కోసం అక్కడున్న నీటి నిల్వ ట్యాంకును తొలగించారు అప్పటినుండి మాకు త్రాగడానికి నీరు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. ఈ విషయం మీద చలిగానిపల్లి పంచాయతీ సెక్రెటరీ గారికి విషయం చెప్పడంతో పంచాయతీ సెక్రెటరీ స్పందించి అక్కడి నుండి పైప్లైన్ కలెక్షన్ తీసుకోండి అని చెప్పడంతో మేము అక్కడి నుండి కలెక్షన్ ఇవ్వడానికి వెళితే %ఎ%. కోట మండలానికి సంబంధించిన కొంతమంది వ్యక్తులు మీకు నీళ్లు వదలమని మీ వల్ల ఏమైతే అది చేసుకుండి అని మాపై దౌర్జన్యం చేశారు. ఈ విషయంపై సివిల్ రైట్స్ డే జరిపిన రోజు ఎమ్మార్వో గారికి అదేవిధంగా ఎంపీడీవో గారికి జననాయకుడు అర్జీ సమర్పించడం జరిగింది. కానీ ఇప్పటి వరకు మాకు ఎలాంటి స్పందన రాలేదు. ఈరోజు రామకుప్పం %వీణా% కార్యాలయంలో సూపర్డెంట్ గారికి అర్జీ ఇవ్వడం జరిగింది. ఈ విషయంపై అధికారులు వెంటనే స్పందించకపోతే %వీ ౹ా% నాయకులు మరియు గ్రామస్తులు కలిసి సీఎం గారి దృష్టికి తీసుకెళ్తామని కుప్పం నియోజకవర్గ కో ఇన్చార్జ్ %ా%. వెంకటేష్ మాదిగ, రామకుప్పం ఇంచార్జ్ గోవిందప్ప మాదిగ, మాజీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాఘవంద్ర మాదిగ, వెంకటేష్ మాదిగ, రమేష్ మాదిగ తెలియజేశారు.

## కుప్పంలో అనుమాన స్థితిలో వ్యక్తి మృతి



**కుప్పం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 6** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని కమతమురు రోడ్డులోచిత్తూరు కన్నన్ లేఔట్లో ఒక వ్యక్తి మృతి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలం చేరుకొని కేసు దర్యాప్తు చేపడుతున్నారు. ఇంకా పోలీసులు దర్యాప్తులో తెలియల్సి ఉంది

## రామకుప్పం మండలం లోని వీర్నాగపురం గ్రామంలో ఎంఆర్పిఎస్ ఎంఎస్పి నూతన గ్రామ కమిటీలు ఎన్నిక

**కుప్పం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 6**



ఈ కార్యక్రమంలో కుప్పం కో ఇన్చార్జ్ వెంకటేష్ మాదిగ మండల అధ్యక్షుడు గోవింద మాదిగ ఈ సమావేశంలో మాట్లాడుతూ గౌరవనీయులు మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు. వీర్నాగపురం గ్రామం నందు ఎంఆర్పిఎస్ ఎంఎస్పి మరియు అనుబంధల సంఘాల నూతన కమిటీ నిర్మాణం ఈ సమావేశంలో గ్రామస్థాయి కమిటీ నిర్మాణం చేసిన తర్వాత అలాగే ఆగస్టు 19 న పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ మాదిగ గారు చిత్తూరు జిల్లాలో నివసించే మాదిగల చైతన్య మహాసభకు వస్తున్న సందర్భంగా జన సమీకరణ పై ప్రధానంగా గ్రామస్తులతో చర్చించడం జరిగినది ఈ సందర్భంగా సభ విజయ వంతానికి కై గ్రామ కమిటీ సభ్యులు ఇన్చార్జిలు అందరూ ప్రతి గ్రామంలో ప్రచారం నివసిస్తూ లికనివిని ఎరగని విధంగా సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ రాఘవేంద్ర మాదిగ. రామకుప్పం మండల ప్రధాన కార్యదర్శి జయప్ప మాదిగ. నాగరాజు మాదిగ.చెంగప్ప. సుబ్బన్న. వెంకటేష్. ఎస్ గోపి. ఎన్ బాబు. కే గోపి. గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు

# కొత్తపేటలో అభివృద్ధి పనులు ప్రారంభించిన,టిడిపి నాయకులు

**కుప్పం రిపబ్లిక్,న్యూస్ : ఆగస్ట్ 5**

కుప్పం పట్టణం కొత్తపేట పరిధిలో అభివృద్ధి పనులు ప్రారంభం అయింది. కొత్తపేట అభివృద్ధికి స్థానిక ప్రజలు సహకరించాలంటూ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మంగళవారం నాడు స్థానిక పెద్దపల్లి గంగమాంబ దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశం విజయవంతం కావడంతో బుధవారం అభివృద్ధికి సంబంధించిన పనులను ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా బుధవారం 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, యూనిట్ ఇంచార్జి ముఖేష్ ల ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ భవనాన్ని పడగొట్టడానికి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు, టిటిడి పాలకమండలి సభ్యులు శాంతారామ్, మునిసిపల్ టిడిపి అధ్యక్షులు రాజకుమార్ లు విచ్చేశారు. ముందుగా వీరు కొత్తపేట అభివృద్ధి పనులు ఎలాంటి ఆటంకం లేకుండా జరగాలని కోరుతూ స్థానిక వరసిద్ధి వినాయక స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, వ్యాపారులు, ప్రజలతో కలిసి మార్కెట్ యార్డ్ వద్దకు చేరుకున్నారు. అనంతరం ఎమ్మెల్సీ స్వయంగా మార్కెట్ యార్డు ప్రహరీ గోడను పగలగొట్టి పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్తపేట అభివృద్ధికి గత పాతికేళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్నారని, ముఖ్యంగా స్థానిక ప్రజలు రోడ్డు





సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. అదే విధంగా గతంలో కొత్తపేట అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్థానికంగా మార్కెట్ యార్డ్ నిర్మించడం జరిగిందన్నారు. అయితే అనివార్య కారణాలవల్ల మార్కెట్ యార్డ్ అనుకున్నంతగా ప్రజలకు ఉపయోగంలోనికి రాకపోగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డంగా మారినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ విషయాలను పరిగణలోనికి తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి స్థానికంగా అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంతో పాటు కొత్తపేట అభివృద్ధికి రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించడమే కాకుండా నిరుపయోగంగా ఉన్న మార్కెట్ యార్డ్ ప్రాంతంలో నూతనంగా ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మార్కెట్ యార్డ్ భవనాన్ని పడగొట్టడానికి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. త్వరితగతిల రోడ్డు విస్తరణ పనులు సైతం ప్రారంభిస్తామని, స్థానికంగా ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసి కొత్తపేటను అన్ని విధాల అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు కొత్తపేట అభివృద్ధికి ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలపడంతో పాటు ఇందుకు సహకరిస్తున్న ఎమ్మెల్సీ, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, స్థానిక నాయకులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, మునిసిపల్ చైర్మన్ సెల్వరాజు, కౌన్సిలర్లు హంస సోమశేఖర్, జిమ్ దాము, జాకీర్ అహ్మద్, సోమశేఖర్, గణపతి, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు బెండనకుప్పం బాబు, మంజునాథ్, రాజారామ్, మాజీ ఎంపీటీసీ కృష్ణన్, శెట్టిపల్లి పంచాయతీ సర్పంచ్ రీటా ఎల్లప్ప, మండల టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి కదిరప్ప, 11వ క్లస్టర్ కో ఇన్చార్జి తిరుమగళ్, యూనిట్ ఇన్చార్జిలు ముఖేష్, డీకే పల్లి మణి, నభి, టీఎన్ఎస్ఎఫ్ మునెప్ప, పట్టణ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ముగం, టిడిపి ఎస్టి సెల్ అధ్యక్షులు నాగభూషణం, షాది మహల్ మాజీ చైర్మన్ అన్సర్ భాష, కొత్తపేట వాసు, తదితర నాయకులతోపాటు కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆంధ్ర నుండి,కుప్పం పాలేరు మీదుగా వృధాగా తమిళనాడు చేరుకున్న వర్షపునీరు

## మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించాలి అంటున్న ప్రజలు





**శాంతిపురం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 5**పాలారు వర్షపు నీటి జలాలు ఏటా టిఎంసి ల నీరు సముద్రం లో కలిసి పోతున్నది నాలుగు దశాబ్దాల కాలంగా ఒక చిన్న పాటి డ్యామ్ నిర్మించు కోలేని దుస్థితి లో ఉన్నాము ఒక్క పాలార్ డ్యామ్ ను కుప్పం నియోజకవర్గం లో నిర్మించు కోగలిగితే నియోజకవర్గ వ్యాప్తంగా భూగర్భ జలాలు భూమి ఉపరి తలంలో ఉండేలా కాన వస్తుంది. దీనిపై ఆంధ్రప్రదేశ్ ప్రతేక రాష్ట్రము గా ఏర్పడక ముందే ఉమ్మడి తమిళనాడు రాష్ట్రము లోని కుప్పం కు డ్యామ్ నిర్మాణం చేపట్టుకునే ప్రతిపాధానాల ఆమోదం ఆనాడే కలిగి ఉన్నది దీన్ని సాధించుకోలేని దౌర్భాగ్య స్థితిలో రాష్ట్ర పాలకులు కుప్పం ప్రాంతానికి అన్యాయం చేస్తూ అసమర్థ పాలకులుగా చరిత్ర హీనులుగా మిగిలి పోయారు ఇప్పటికైనా కేంద్రం ప్రభుత్వంలో భాగస్వామ్య పార్టీగా కొనసాగుతున్న నేపథ్యంలో పాలారు డ్యామ్ సాధించి పెడితే మరో కాటన్ దొరల పాలక పెద్దల పేరు సువర్ణక్షారాలతో లికించ దగ్గవిధంగా ఘనత వహిస్తారు అంటున్న ప్రజలు ఈ విషయాన్ని మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి దృష్టికి మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు తీసుకొని వెళ్లి ఈ విషయాన్ని పరిష్కారం చేయగలరని కోరుకుంటున్నాము

# 15 వేల ఎకరాల్లో పూర్తయిన వరి నాట్లు

## సస్యరక్షణ చర్యలపై వ్యవసాయ శాఖ కీలక సూచనలు

**బండి ఆత్మకూరు, ఆగస్టు 6, (రిపబ్లిక్ న్యూస్):-**




బండి ఆత్మకూరు మండలంలో 26 వేల ఎకరాల సాధారణ విస్తీర్ణానికి గాను 15 వేల ఎకరాల్లో వరి నాట్లు పూర్తయినట్లు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా ఆయన సస్యరక్షణ చర్యలపై రైతులకు కీలక సూచనలు చేశారు. బుధవారం మండలంలోని జి లింగాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ అర్హత ఉండి లబ్ధి పొందనీ రైతులు సంబంధిత రైతు సేవ కేంద్రం సిబ్బంది వద్ద అర్జీ పెట్టుకోవాలని రైతులకు సూచించారు.ఆ తర్వాత పంటల సాగులో చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. కలుపు మొక్కలను నియంత్రించడానికి నాట్లు వేసిన రెండు నుండి మూడు రోజుల లోపు ఒక ఎకరాకు 500 మిల్లీ లీటర్ల చొప్పున క్రేజ్ (ప్రెటిలాక్లోర్ 50% ఇసి) లేదా ఎకరాకు 4 కిలోల చొప్పున ఎరేజ్ స్ట్రాంగ్ (బెన్సల్ఫ్యూరాన్ మిథైల్ 0.6% ం ప్రెటిలాక్లోర్ 6% గ్రాను ముందస్తుగా వాడాలనీ చెప్పారు. వరి నాటిన 20 నుంచి 40 రోజుల అనంతరం ఎకరాకు 80 మి.లీ. చొప్పున నామినీ గోల్డ్ (బిస్పైరిబాక్ సోడియం 10% %ాజ%) ద్వారా కలుపుకుని మెరుగ్గా నివారించవచ్చునని వ్యవసాయ అధికారి వివరించారు. మొక్కజొన్న పంటలో కాండం తొలుచు పురుగు నివారణకు సస్యరక్షణ చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించారు. పిల్ల పురుగులు ఆకులపై హరితాన్ని గోకి తింటుంది, తర్వాత కాండం లోపలికి చేరుతుంది. ఆకులపై వరుస క్రమంలో పొడవాటి చిల్లులు కనిపిస్తాయి, దీని నివారణకు క్లోరంట్రినిప్రోల్ 18.5% ఎస్ పి 60 మీ.లి/ఎకారని పిచికారి చేయాలనీ సూచించారు. వీటి తీవ్రత ఎక్కువ ఉన్నప్పుడు కార్బోఫిరాన్ 3జి గుళికలు 3 కిలోలు ఎకరానికి పైరు మొలకెత్తిన 25 నుంచి 30 రోజులకు ఆకుల సుడులలో వేయాలని తెలిపారు. కత్తెర పురుగు మొదటి దశ గొంగళి పురుగు ఆకులపై పత్ర హరితాన్ని గోకితింటూ ఆకులపై రంధ్రాలు చేస్తుందన్నారు. ఇటువంటి రంధ్రాలు ఆకులపై నిలువుగా కనిపిస్తాయన్నారు. గొంగళి పురుగు పెరిగే కొద్దీ ఆకుల చివరల నుండి తింటూ ఆకులను కత్తిరించినట్టుగా కనిపిస్తూ ఆకులను పూర్తిగా తినివేయుట గమనించ వచ్చునని తెలిపారు.ఆకు సుడులు,కాండాన్ని కూడా తొలిచి రంధ్రాలు చేసి పంటను నష్టపరుస్తుందన్నారు.కంకి లేత కండలను కూడా నష్టపరుస్తుందన్నారు. నివారణకు ఎమామెక్టిన్ బెంజోయేట్ 5% ఎస్ జి 80 గ్రా లేదా స్పినోసాడ్ 45% ఎస్. సి 60 మి. లి/ఎ పిచికారి చేయాలన్నారు. . అనంతరం ఏఈఓ అష్రఫ్ మాట్లాడుతూ రైతులు పంట నమోదు చేయించుకోవాలని, పంట బీమా చేయించుకోవడానికి ఈనెల 14వ తేదీ చివరి తేదీ కాబట్టి ఇన్సూరెన్స్ ప్రీమియం అమౌంట్ చెల్లించి పంట బీమా సదుపాయం పొందాలని తెలిపారు. వెటర్నరీ డాక్టర్ అనూష మాట్లాడుతూ.. పాడి పశువులు కలిగిన రైతులు బ్లాంకెట్ సర్వే లో పాల్గొని ఆర్థికంగా లబ్ధి పొందడానికి కావాల్సిన పథకాలను ప్రభుత్వానికి తెలపాలని రైతులను కోరారు. మినీ గోకులం కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది మధు పలువూరు రైతులు పాల్గొన్నారు.

## రేఖనాయక్ తండాలో పాముకాటుతో మూడేళ్ల బాలుడి మృతి

**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 07రిపబ్లిక్ న్యూస్**



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నాగలిగిద్ద మండలం రేఖనాయక్ తండాలో పాముకాటుతో మూడేళ్ల బాలుడు మృతి చెందాడు. స్థానికుల వివరాలిలా తండాకు చెందిన వెంకట్, లక్ష్మి దంపతుల కొడుకు రోహిత్ నిన్న రాత్రి ఇంట్లో పడుకున్నప్పుడు పాము కరిచింది. బాలుడిని ఖేడ్ ఆసుపత్రికి తీసుకెళ్లగా, పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. 'అయ్యో నా కొడుకా..అప్పుడే నూరేళ్లు నిండాయా' అంటూ కన్నతల్లి అవేదన

## సీజనల్ వ్యాధులపై ప్రజలకు అప్రమత్తం చేయాలి

### : నారాయణ ఖేడ్ సబ్ కలెక్టర్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 07రిపబ్లిక్ న్యూస్**



నా రా య ు ణ ఖే డ్ నియోజకవర్గంలోబస్తీలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ప్రజారోగ్యంపై దృష్టి పెట్టాలని నారాయణ ఖేడ్ సబ్ కలెక్టర్ హారతి సూచించారు. పట్టణంలోని బస్తీ దవాఖాన వైద్యాధికారి డాక్టర్ నిఖిత మంగళవారం సబ్ కలెక్టర్ హారతిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు శ్రీసత్య సాయి చిత్రాన్ని బహుకరించారు. పట్టణంలోని బస్తీ దవాఖాన పరిస్థితులపై సబ్ కలెక్టర్కు విన్నవించారు. ప్రజలకు సీజనల్ వ్యాధులపై అప్రమత్తం చేయాలన్నారు.

# జగిత్యాల రవాణా శాఖ అధికారి కార్యాలయంలో ఏసీబీ దాడులు

## - రూ. 22 వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఆర్టీవో బద్రు నాయక్

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 06 ( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా రవాణా శాఖలో అవినీతి కి పాల్పడి కార్యాలయ పెద్ద సొర చేప ( ఆర్టీవో ) బద్రు నాయక్ ఏసీబీ వలలో చిక్కిన సంఘటన చోటు చేసుకుంది. కార్యాలయం నుండి అందిన వివరాల ప్రకారంగా శశిధర్ అనే వ్యక్తి కి చెందిన జెసిబి వాహనం పోలీసులచే పట్టుబడింది. దాని విడుదల చేయడానికి రూ. 22000/- లంచం డిమాండ్ చేసిన బద్రు నాయక్ బాధితుడు నుండి డబ్బులు తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ ( ఏసీబీ) అధికారులు ఆయనను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు. విశేషమేమిటంటే ఈనెల 31 న పదవి విరమణ చేయనున్న ఆర్టీవో బద్రు నాయక్ పదవి విరమణకు ముందు ఇలా లంచం తీసుకుంటూ పట్టుబడడం జిల్లాలో సంచలనంగా మారింది. ఏసీబీ అధికారులు ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సమాచారం.

## భవిత కేంద్రాన్ని తనిఖీ చేసిన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 07రిపబ్లిక్ న్యూస్**



ఆందోల్ కేంద్రం లోని భవిత కేంద్రాన్ని కలెక్టర్ ప్రావీణ్య బుధవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ప్రత్యేక అవసరాల పిల్లలతో మాట్లాడి విద్యా బోధన గురించి అడిగి తెలుసుకున్నారు. భవిత కేంద్రాల్లోని ఐఆర్పీలు, ఉపాధ్యాయులు రెగ్యులర్ గా రావాలని సూచించారు. దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ, స్పీచ్ తెరపి పకడ్బందీగా చేయించాలని ఆదేశించారు.

# ఇండ్ల నిర్మాణాలకు పర్మిషన్లు ఇవ్వాలి

## గ్రామ పంచాయతీ ఆఫీస్ ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

**ఆఫీస్ ముందు బైఠాయించి ఆందోళన చేయడంతో ఇండ్ల నిర్మాణానికి పర్మిషన్లు ఇవ్వడానికి పంచాయతీ కార్యదర్శి హామీ**

**ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చిన వారందరికీ ఇండ్ల నిర్మాణాలకు పర్మిషన్లు ఇచ్చేవరకు పేద ప్రజలకు అండగా సిపిఎం పోరాటం**

**సిపిఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్**







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 07రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండల కేంద్రంలో ఇండ్ల స్థలాల పొజిషన్ కలిగి పట్టా సర్టిఫికెట్లు ఉన్న వారికి ఇంటి నిర్మాణాలకు పర్మిషన్లు ఇవ్వాలని గంగారం పంచాయతీ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.. పంచాయతీ ఆఫీస్ ముందు బైఠాయించి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం జరిగింది.. పంచాయతీ కార్యదర్శిని ఇళ్ల స్థలాల పట్టాలి ఇచ్చి పొజిషన్ చూపెట్టి రెండు సంవత్సరాలైనా ఎందుకు ఇండ్ల నిర్మాణానికి పర్మిషన్లు ఇవ్వడం లేదని నిలదీశారు.. పర్మిషన్లు ఇచ్చేంతవరకు ఆందోళన విరమించమని అనడంతో పంచాయతీ కార్యదర్శి తహసిల్దార్ గారితో ఫోన్లో మాట్లాడినారు.. ఇండ్ల స్థలాల పట్టాలు ఉన్నవారు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకుంటే పర్మిషన్ ఇస్తామని, ఆగస్టు 15 తర్వాత తహసీల్దారు వచ్చి పరిశీలిస్తారని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించడం జరిగింది..

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ... గంగారం గ్రామంలోని సర్వే నెంబర్ 1,5,243లో గల ప్రభుత్వ భూమిలో నిరుపేదలకు సుమారు 100 మందికి రెండు సంవత్సరాల క్రితం ప్రభుత్వ అధికారులు ఇండ్ల స్థలాలకు పట్టాలిచ్చి పొజిషన్ చూపెట్టారని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఇంటి నిర్మాణం కోసం పర్మిషన్లు ఇవ్వాలని కోరగా నిర్లక్ష్యం చేయడంతో ఆందోళన చేయవలసి వస్తుందని అన్నారు. ఈ గ్రామంలోని మూడుసార్లు ఇండ్ల స్థలాలు పట్టాలి ఇచ్చి వాటి కాలపరిమితి అయిపోయిందనే సాకుతో పట్టాలని రద్దుచేస్తూ నిరుపేద ప్రజలకు మోసం చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం పట్టాలున్న వారందరికీ ఇండ్ల నిర్మాణం కోసం పర్మిషన్లు వెంటనే ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.. ఏ విధంగా అయితే సర్టిఫికెట్లు అందజేసిందో అదే విధంగా ఆ స్థలాలలో ఇందిరమ్మఇంటి నిర్మాణం కొరకు వెంటనే పర్మిషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోకపోతే పోరాటం తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే. రాజయ్య, మండల కమిటీ సభ్యులు బాబురావు,ప్రవీణ్, గ్రామస్థాయి నాయకులు సాల్మన్, ప్రశాంత్, గ్రామస్తులు ఆంజనేయులు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ ప్రాజెక్టు సీడీపీఓ సుజాత



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 07రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంలో తల్లిపాల వారోత్సవా లు నారాయణఖేడ్ లోని జంట గ్రామమైన మంగళ్ పేటలో బుధవారం నాడు నాలుగవ అంగన్వాడి సెంటర్ లో తల్లులకు అవగాహన కల్పించారు ఈ ప్రోగ్రాం కు నారాయణఖేడ్ ప్రాజెక్టు సీడీపీఓ సుజాత మేడం గారు మరియు ఏసి డిపిఓ సుశీల గారు సూపర్వైజర్ జమున మేడం గారు హాజరయ్యారు. తల్లిపాలు తప్ప డబ్బా పాలు పట్టించొద్దని సి డి పి ఓ వారికి ఉద్దేశించి చెప్పడం జరిగింది పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలి. అందులో వ్యాధి నిరోధక శక్తి తట్టుకునే కెపాసిటీ ఉంటుంది అని నారాయణఖేడ్ సిడిపిఓ సుజాత వివరించారు. అమ్మ పాలు ముద్దు, డబ్బా పాలు వద్దు అని అంగన్వాడి టీచర్లకు తెలిపారు. ఈ కార్యక్రమానికి టీచర్స్ మరియు వారి వారి పిల్లల తల్లులు హాజరయ్యారు. గంటలోపు పిల్లలకు ముర్రుపాలు తాగిస్తే అందులో వ్యాధి నిరోశక్తి ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ లోని అంగన్వాడి టీచర్స్ రోజా,విమల, అనురాధ, విజయలక్ష్మి, అనిత, జగదేవి, స్వరూప, నాగేశ్వరి, బసంతి, యశోద, అంబిక, రాధమ్మ, తదితరులు పాల్గొన్నారు. నారాయణఖేడ్ లోని ఆయా ఆయా సెంటర్లోని ఆయమ్మలు పాల్గొన్నారు.

# వ్యవసాయ యంత్ర పరికరాలకు దరఖాస్తు చేసుకోవాలి

**- మండల వ్యవసాయ అధికారి ముక్తీశ్వర్**



**రాయికల్ రురల్ ఆగస్ట్ 06 (రిపబ్లిక్ న్యూస్)**రైతులు వ్యవసాయ యంత్ర పరికరాలకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ముక్తీశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగాప్రభుత్వ వ్యవసాయ యాంత్రీకరణ ఉప పథకం కింద రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేయడం జరుగుతుందని ఈ పథకంలో భాగంగా రాయికల్ మండలానికి బ్యాటరీ ఆపరేట్ స్ప్రేయర్ –246,క్నాప్సాక్ హ్యాండ్ స్ప్రేయర్ బి 40,సీడ్ కం ఫెర్టిలైజర్ డ్రిల్ –3,బ్రష్ కట్టర్ బి 03,పవర్ టిల్లర్ బి 02,రోటావేటర్ బి 12, స్ట్రా బాయిలర్ బి 03,పవర్ వీడర్ బి 01, డిస్కో హారో, ఎంబి ప్లగ్ బి17,బండు ఫార్మర్ –01పరికరాలు అందుబాటులో కలవని తెలిపారు. సన్న, చిన్న కారు, ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులకు 50% రాయితీ, మిగతా రైతులకు 40% రాయితీ పొందవచ్చునని తెలిపారు. ఆసక్తి గల రైతులు దరఖాస్తు ఫారం, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ట్రాక్టర్లతో నడిపే యంత్రాలకు ట్రాక్టర్ ఆర్. సీ బుక్ జిరాక్స్,డిడి వివరాలతో ఈ నెల 12వ తారీకు లోపు మండల వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన భూపతిపూర్ విద్యార్థిని



**రాయికల్ రురల్ ఆగస్ట్ 06 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని సంద్రుగు ప్రవస్తి జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీల్లో అండర్ 12 బాలికల విభాగంలో లాంగ్ జంప్ లో ప్రథమ స్థానం సాధించి జనగాం లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా విజేత వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సోమ రమేష్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్రస్థాయిలో కూడా విజయం సాధించాలని ప్రోత్సాహకంగా నగదు అందచేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ పిడి రాజగోపాల్, తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, యూత్ సభ్యులు ప్రతాప్ రెడ్డి,విక్రమ్,రవిష్ రెడ్డి, టీవీ గోపాల్, దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

# సైనిక గ్రూప్ ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం



**రాయికల్ పట్టణం. ఆగస్టు 06.( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలోని ప్రణుతి జూనియర్ కళాశాలలో గంజాయి, మత్తు పదార్థాల పైన, బెట్టింగ్ యాప్స్, మొబైల్ పైన విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క విద్యార్థి కూడా డ్రగ్స్ మాయలో పడకుండా ఉండాలి. మాదక ద్రవ్యాలను ఎట్టి పరిస్థితుల్లో సేవించరాదు. బెట్టింగ్ యాప్స్ కి ప్రతి ఒక్కరు కూడా దూరంగా ఉండాలని అని మరియు మన భారతదేశం ను డ్రగ్స్ లేని సమాజంగా మనమంతా కలిసి నిర్మిద్దామని అన్నారు. మీ దృష్టికి మత్తు పదార్థాలను స్వీకరిస్తున్నట్టు ఎవరైనా కనిపిస్తే వెంటనే మీ పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వాలని లేదంటే డయల్ తెలంగాణ పోలీస్ 112 కాల్ చేసి సమాచారాన్ని తెలపాలని అన్నారు. అలాగే మిలటరీ జాబ్స్ కి తెలంగాణ స్టేట్ పోలీస్ జాబ్స్ కి ప్రిపేర్ అయ్యే ప్రతి ఒక్క అభ్యర్థికి కూడా మా సైనిక గ్రూప్ అండగా ఉంటుందని జగిత్యాల ఇంచార్జ్ పంచతి బాలరాజు తెలిపారు. ఈ సదస్సును పురస్కరించుకొని ఇటీవలే ఆర్మీ నుండి రిటైర్డ్ అయిన మాజీ సైనిక అధికారి భూపతిపూర్ గ్రామానికి చెందిన నూకల మల్లేశం గారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తిరుపతి, మాజీ సైనిక అధికారి నూకల మల్లేష్, పోలీస్ కానిస్టేబుల్ మనోజ్, శ్రీ నేతాజీ యూత్ అధ్యక్షులు అస్లాం,నరేష్, మధు, రాజేందర్, వేణుగోపాల్, కే. శేఖర్, రాజశేఖర్, వినయ్, లెక్చరర్ బృందం పాల్గొన్నారు.

# రాయికల్ పట్టణంలో 8వ వార్డులో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

**రాయికల్ పట్టణం. ఆగస్టు 06.( రిపబ్లిక్ న్యూస్)**



రాయికల్ పట్టణంలోని 8వ వార్డులో చెల్లా రాణి, సుర లక్ష్మీ గార్లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో ఈరోజు వారు ఇండ్లకు 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కడకుంట్ల నరేష్ గారి ఆధ్వర్యంలో ముగ్గు పోయడం జరిగింది. ఈ సందర్భంగా కడకుంట్ల నరేష్ గారు మాట్లాడుతూ అర్హులైన పెదలందరికి పార్టీ బేధాలు లేకుండా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసునందుకు చాలా సంతోషంగా ఉందని చెప్తూ ఈ సందర్భంగా వార్డు ప్రజలు నాయకులు సీఎం రేవంత్ రెడ్డికి మరియు మాజీ మంత్రవర్యులు జీవన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్,మేనేజర్ వెంకట్,వార్డు ఆఫీసర్ %ఎం% రాజాక్, సల్మాన్, నరేష్,విజయ్ మరియు పట్టణ నాయకులు దువ్వాక రాజరెడ్డి, బొద్దుల శివ తదితరులు పాల్గొన్నారు....

# శ్రీమతి సుష్మా స్వరాజ్ గారి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన బిజేపి సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు



**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 07రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా పటాన్ చెఱువు నియోజకవర్గం రామచంద్రపురం పట్టణంలో శ్రీమతి సుష్మా స్వరాజ్ గారి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించరుశ్రీమతి సుష్మాస్వరాజ్ గారు మన మధ్య లేకున్నా తెలంగాణ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా తెలంగాణ చిన్నమ్మ గా నిలిచిపోతుంది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి గారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కోల్కూర్ రాజశేఖర్ రెడ్డి గారు. నందా రెడ్డి గారు. లక్ష్మణ్ గౌడ్ గారు. రాజేశ్వరి మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులకు సరైన బోధన నాణ్యమైన భోజనం అందించాలి

**బీసీ యువజన సంఘం యూత్ ప్రెసిడెంట్ షేక్ సైభాస్**





**బషీరాబాద్ ఆగష్టు 06 (రిపబ్లిక్ న్యూస్)** బషీరాబాద్ మండల్ బిసి యువజన సంఘం యూత్ ప్రెసిడెంట్ షేక్ సైబాస్ ఆధ్వర్యంలో హాస్టల్, కాలేజ్, పాఠశాలను బుధవారం సందర్శించి విద్యార్థుల కు మంచి విద్య బోధన చేయాలనీ అదే విధంగా పలు విషయాలపై హాస్టల్ వార్డెన్ విద్యార్థులతో చర్చించి భోజనం తనిఖీలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాండూర్ నియోజకవర్గం. కార్యదర్శి జగదీష్ తాండూర్ నియోజవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ మధుసూదన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి నివాళి అర్పించిన నారాయణ ఖేడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 07రిపబ్లిక్ న్యూస్:**తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో గల ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు ప్రొఫెసర్ జయశంకర్ సార్ గారు తెలంగాణ రాష్ట్ర అవతరణ కోసం ఆయన జీవితాన్ని త్యాగం చేశారని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు పరమేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్,పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్ మాజీ ఎంపీటీసీ లు ముజామిల్, భూపాల్, బక్షిరామ్, మండల పార్టీ యువత ఉపాధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, నర్సింలు యాదవ్, అధ్యక్షులు మచ్చేందర్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు గోపాల్,నాయకులు సురేష్, అశోక్ రెడ్డి, గణపతి, తదితరులు ఉన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

**తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం. -టీచర్ రాజేశ్వరి**



**తాండూరు, ఆగస్ట్ 6. (రిపబ్లిక్ న్యూస్):**
తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని అంగన్వాడి టీచర్ రాజేశ్వరి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం తాండూరు మున్సిపల్ పరిధిలోని 33వ వార్డు అంగన్వాడి కేంద్రం 1 లో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రాజేశ్వరి ఏఎన్ఎం శాంత మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లిపాలు పట్టించాలని సూచించారు. తల్లిపాలే పుట్టిన బిడ్డకు ఆరోగ్యాన్ని అందిస్తాయని అన్నారు. తల్లిపాలు బిడ్డకు అమృతంతో ' సమానమన్నారు. తల్లిపాలలో రోగనిరోధకశక్తిని పెంపొందిస్తాయన్నారు. పుట్టిన గంటకు శిశు వు ముర్రుపాలు అందించడం వల్ల ఆరోగ్యంగా ఎదుగుతారని అన్నారు. చిన్నారుల్లో వ్యాధులను నియంత్రించేందుకు దోహదపడతాయన్నా రు. తల్లి బిడ్డకు ఎంతపాలు ఇస్తే శిశువు రక్షణగా ఉంటుందన్నారు. గర్భిణీ, బాలింతలు తల్లిపాల విశిష్టతపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చిన్నారులకు అన్నప్రసారణ చేశారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ, బాలింతలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ని వెంటనే సస్పెండ్ చేయాలి

**కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎడ్ల సురేష్**



**బషీరాబాద్ ఆగష్టు 06(రిపబ్లిక్ న్యూస్)**
వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ని వెంటనే సస్పెండ్ చేయాలనీ జిల్లా కేవిపీస్ సహాయ కార్యదర్శి ఎడ్ల సురేష్ డిమాండ్ చేశారు. బుధవారం బషీరాబాద్ మండల కేంద్రం అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలుపుతూ దళితుల పైన దాడి చేసిన నిందుతులను అరెస్టు చేయాలనీ కలవడానికి వెళ్తే దురుషగా మాట్లాడుతూ కార్యాలయం నుండి బయటకు వెళ్లి పోండి అని దళిత ప్రజా సంఘాల నాయకలను అవమాన పరిచిన జిల్లా ఎస్పీ ని సస్పెండ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో నరేష్, రాజు, జగదీష్, రమేష్ తదితరులు ఉన్నారు.

# ఢిల్లీలో చెన్నూరు కాంగ్రెస్ నేతల ఆందోళన




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి , ఆగష్టు 06. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :**
బీసీలకు 42శాతం రిజర్వేషన్లకి ఆమోదం తెలపాలని కోరుతూ.. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ నేతలు చేపట్టిన ఆందోళనలో కాంగ్రెస్ చెన్నూరు నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి జాడి రాజేందర్, పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్నారు. ప్రధాని మోడీ 42శాతం రిజర్వేషన్ల ఆమోదంపై కాలం వెళ్ళదీస్తూ బీసీలను మోసం చేస్తున్నాడని, ఇప్పటికైనా బీసీలకు 42శాతం రిజర్వేషన్లను ఆమోధించాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# గుంతల మయంగా మారిన రోడ్ల పరిస్థితి పరిశీలిస్తున్న జిఎంఆర్ ఫౌండేషన్ టీం సభ్యులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 07రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని మన్సున్పూర్ 8వ వార్డ్ లో గల చర్చి రోడ్డు నడవడానికి కూడా ఇబ్బందిగా మారింది ఈ రోడ్డు స్థాపనకు కొన్ని సార్లు ప్రజా ప్రతినిధులకు అధికారులకు సమాచారం అందించినా కూడా ఏమాత్రం ఫలితం లేదు దయచేసి వీలైనంత తొందరలో నూతన సీసీ రోడ్డును వేయించాలని కోరుతున్నాము ఇందులో 8వ వార్డ్ జిఎంఆర్ టీం సభ్యులు తుకారం,రాములు,కాశయ్య, మనోహర్,బాలరాజ్,గోపాల్, మొగులయ్య,అమ్రేష్ తదితరులు ఉన్నారు

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



# అంగరంగ వైభవంగాశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయపున: ప్రతిష్ట

**ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి ప్రజ్ఞానంద సరస్వతి .**

**అమ్మవారిని దర్శించుకున్న మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు.**







**వెలుగోడుఆగస్టు 6 రిపబ్లిక్ న్యూస్** నంద్యాల జిల్లా వెలుగోడు మండలం వెలుగోడుగ్రామంలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి నూతన దేవాలయ పున: ప్రతిష్ట బుధవారం నాడు అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ప్రతిష్ట కార్యక్రమానికి వెలుగోడు పట్టణ ఆర్యవైశ్యులతో పాటు రాష్ట్ర నలుమూలల నుండి ఆర్యవైశ్య సోదరులు, సోదరీమణులు భారీగా పాల్గొనడంతో పట్టణంలో పండగ వాతావరణం నెలకొంది. మహోత్సవానికి పరమ పూజ శ్రీ శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి (బాలస్వామి), కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేశ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరిని వెలుగోడు వేద పండితులు పూర్ణకుంభ హారతితో స్వాగతం పలికారు. మండలం ఎంపీపీ లాలం రమేష్, సంజీవరాయ ప్రసాద్, బలు సా రాము ఆలయ కమిటీ సభ్యులు బొకేలు ఇచ్చి మేళతాళాలతో ఘనంగా ఆహ్వానించారు. ఆలయ పున: ప్రతిష్ట ను పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి చే వేద పండితుల మంత్రోచ్ఛారణ తో ఘనంగా నిర్వహించారు. అనంతరం పీఠాధిపతి ప్రజ్ఞానంద సరస్వతి భక్తులను ఉద్దేశించి దైవ ప్రవచనలు చేశారు. ఆర్య వైశ్య సోదరులు, సోదరీమణులు భారీగా పాల్గొని తమ ఇంటి ఇలవేల్పు అయినా అమ్మవారిని దర్శించుకుని ఆమె కటాక్షం పొందారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బి%శీ%గు మళ్ళశ్యాంసుందర్ గుప్తా, నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు నాగ మహేష్, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగేంద్ర, కండే శ్యామ్ సుందర్ లాల్, వెలుగోడుఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లాలంసుధాకర్, ప్రధాన కార్యదర్శి లాలం రామకృష్ణ, ఉపాధ్యక్షులు లాలం జనార్ధన, కోశాధికారి మాలపాటి శ్రీనివాసులు, జాయింట్ కోశాధికారి సివి లక్ష్మీనారాయణ, గౌరవ సలహాదారులు జూటూరు నాగ పుల్లయ్య, బీవీ బాలయ్య, మాలపాటి రమణయ్య, చిత్రాల రమణయ్య , మరియు ఆర్యవైశ్య సభ్యులు ,భక్తాదులు పాల్గొన్నారు. అనంతరం భక్తాదులందరికిఅన్నదాన చేశారు. తదుపరి వెలుగోడు పట్టణానికి చెందిన సుమారు 400 మంది ఆర్యవైశ్య ఆడపడుచులకు ఒడి బియ్యం కార్యక్రమం మహిళా మండలి అధ్యక్షురాలు లాలం మాధవి మరియు కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

**వైద్యులు, సిబ్బంది రోజువారి విధులలో తప్పనిసరిగా హాజరు కావాలి -రైతులు అవసరం మేరకు యూరియా వినియోగించాలి**

**అధిక ధరకు ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవు -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**





**గోస్పాడు, ఆగస్టు, 06( రిపబ్లిక్ న్యూస్) :-**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందజేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా వైద్యాధికారులను ఆదేశించారు.బుధవారం గోస్పాడు మండల కేంద్రంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రైతు సేవ కేంద్రం, ప్రైవేటు ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు.ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో ఎంత మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు ? ఎన్ని డెలివరీ కేసులు నమోదు అయ్యాయి ? ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి సరిపడా మందులు అందుబాటులో ఉన్నాయా లేదా ? గడువు తేది ముగిసిన ఔషధాలను ఏం చేస్తున్నారు అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సదుపాయం అందిస్తారనే ధీమాతో ప్రజలు ఆసుపత్రులకు వస్తారని, ఆ మేరకు పీహెచ్సీలో మెరుగైన వైద్యం అందించాలన్నారు. అదే విధంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీ అవ్వడం శ్రేయస్కరం అనే విషయం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ఎక్కువ శాతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలు పెరిగే అవకాశం ఉంటుందన్నారు. అందుకు అవసరమైన సిబ్బంది కొరత ఉంటే కూడా భర్తీ చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. అంతేకాకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణంలో పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలన్నారు. అనంతరం వైద్య చికిత్స కోసం వచ్చిన వారితో కూడా కలెక్టర్ మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఏ సమస్యతో ఆసుపత్రికి వచ్చార, వైద్యులు బాగా చూస్తున్నారా, వైద్య సేవలు ఎలా ఉన్నాయి, టెస్టులు ఇక్కడే నిర్వహిస్తున్నారా లేదా తదితర అంశాలలో వచ్చిన పేషంట్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అనంతరం అక్కడికి సమీపంలోని రైతు సేవ కేంద్రాన్ని పరిశీలించారు. ఎంత మేర రైతుల పొలాలు రైతు సేవా కేంద్రంలో నమోదు అయ్యాయి, రైతులందరికి ఈ పంట నమోదు, రైతుల ఈ-కెవైసి పూర్తి చేశారా, ఎంత విస్తీర్ణం పూర్తి చేశారు, ఇంకా ఎంత చేయాల్సి ఉంది, యూరియా లభ్యత ఎంత మేర ఉంది, ఇంకా అదనంగా ఎంత మేర యూరియా అవసరం అనే విషయాలను రైతు సేవా కేంద్రం సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా రైతులకు పంటలకు సరిపడా యూరియా మాత్రమే వినియోగించేలా అవగాహన కల్పించాలని తద్వారా భూసారం తగ్గకుండా పంటకు సరిపడా దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందన్నారు.అనంతరం మండల కేంద్రంలోని శ్రీ వెంకట సాయి ప్రైవేటు ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలో ఎరువులు, డిఏపి ఎంత మేర నిల్వలు ఉన్నాయని రిజిస్టర్లను పరిశీలించారు. ఎరువుల అవసరం మేరకు రైతులు వచ్చినప్పుడు అధిక ధరకు విక్రయించకుండా ప్రభుత్వం నిర్దేశించిన ధరకు మాత్రమే విక్రయించాలని, అధిక ధరలకు విక్రయిస్తే చట్ట పరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని దుకాణదారులను కలెక్టర్ హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎంపీడీవో పీహెచ్సీ వైద్యులు సిబ్బంది, ఆర్ఎస్కే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈవ్ టీజింగ్ కు పాల్పడితే సమాచారం అందించండి

**శక్తి యాప్ ఉపయోగించే విధానం, ప్రయోజనాలపై అవగాహన - మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాం**

**నంద్యాల పట్టణ కేంద్రంలోని గవర్నమెంట్ బాలికల కళాశాలలో ప్రస్తుత చట్టాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు**






నంద్యాల క్రైం, ఆగస్టు 6, (రిపబ్లిక్ న్యూస్): ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాం నంద్యాల పట్టణ కేంద్రంలోని గవర్నమెంట్ బాలికల కళాశాల నందు ప్రస్తుత చట్టాలపై, శక్తి యాప్, ఈవ్ టీజింగ్ మొదలగు వాటిపై అవగాహన అల్పించడం జరిగింది. ఈ సంధర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత చట్టలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలని ఎలాంటి క్లిష్ట సంధార్భాలు వచ్చిన ఎదుర్కొనేల సిద్ధం కావాలని మహిళలకు ఉపయోగపడే చట్టలగురించి వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. శక్తి యాప్ వాటి ప్రయోజనాలు ,శక్తి టీమ్ జిల్లాలో ఏ విధంగా పనిచేసేవిధానం గురించి వివరించారూ

ఏదైనా కొత్త ప్రదేశం వెళ్లినప్పుడు అక్కడ వాట్సాప్ సాయం కోరే శక్తి యాప్ లోని ఫీచర్స్ వివరించారు. ఏదైనా అపాయం వచ్చినప్పుడు మహిళలు తమను తాము రక్షించుకునేదుకు సెల్ఫ్ డిఫెన్స్ పై కూడా జిల్లా శక్తి టీం బందాలు అవగాహన కల్పించడం జరుతుందన్నారు . ఎవరైనా ఈవ్ టీజింగ్ కు గురైతే పోలీసులకు సమాచారం అందించాలని అత్యవసర సమయంలో ఉపయోగించవలసిన నంబర్ల వివరాలు తెలియజేశారు. ఏ ఆపదలోనైనా 112 కాల్ చేయండి. ఏదైనా సైబర్ నేరాలు జరిగినప్పుడు 1930, ఉమెన్ హెల్ప్ లైన్ మరియు చైల్డ్ మ్యారేజెస్ మొదలగు వాటికి 181 డయల్ చేయండి. ఒకచిన్నపిల్లల రక్షణ భద్రత కొరకు 1098, డ్రగ్స్ టోల్ ఫ్రీ నంబర్ 1972 మొదలగు వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమనకు మహిళా కాలేజీ ప్రిన్సిపాల్, డిస్టిక్ హెడ్ క్వార్టర్, సబ్ డివిజనల్ శక్తి టీమ్ మెంబర్స్ పాల్గొన్నారు

# వెలుగోడు సొసైటీ, జువారి డీలర్ షాపుల ఆకస్మిక తనిఖీ చేసిన ఏవో స్వాతి.



**వెలుగోడు ఆగస్టు 6 రిపబ్లిక్ న్యూస్**
వెలుగోడు రైతు పరస్పర సహకార సొసైటీ మరియు వెలుగోడు జువారి డీలర్ షాప్ లను బుధవారం నాడు మండల వ్యవసాయ అధికారిని స్వాతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ లోభాగంగా స్టాక్ బుక్కులు మరియు వారి యొక్క ఫిజికల్ స్టాక్, బిల్ బుక్కులు అన్నింటిని తనిఖీ చేశారు. అదేవిధంగా ఎరువులు కొనుగోలుకు అక్కడికి వచ్చిన రైతులు పెద్దమూర్తుజ గుంతకందాల, నజీర్ అహ్మద్, పి చక్రపాణి వెలుగోడు, హబీబ్ , కమల్ భాష లను డీలర్లు యూరియా కరెక్ట్ రేటుకి ఇస్తున్నారా లేదా మరియు బిల్లులు ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. డీలర్లు రైతులకు ఎరువులను అధిక ధరలకు విక్రయించిన, బ్లాక్ మార్కెటింగ్ చేసిన, కొనుగోలు చేసిన ఎరువులకు బిల్లు ఇవ్వకపోయినా రైతులు వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె తెలిపారు. అటువంటి చర్యలకు పాల్పడిన డీలర్లకు వెంటనే లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు.

# కాంట్రాక్టుల కొరకే సాగునీటి ప్రాజెక్టులు



**నంద్యాల ఆగస్టు 6( రిపబ్లిక్ న్యూస్) :** పోలవరం బనకచర్ల ప్రాజెక్టు కాంట్రాక్టర్ల ప్రయోజనాల కొరకే తప్ప ఇది రాయలసీమకు ఏమాత్రం లబ్ది చేకూరదని ఆలోచనాపరులు వేదిక నాయకులు విశ్రాంత ఐపియస్ అధికారి ఎ.బి. వెంకటేశ్వరరావు ఘాటుగా విమర్శించారు. రాయలసీమలో ప్రాజెక్టులు, నీటి లభ్యత క్షేత్రస్థాయిలో ప్రాజెక్టుల స్థితిగతులను తెలుసుకోవడానికి మూడు రోజుల పర్యటనలో భాగంగా నిన్న మల్యాల, ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకాలు, పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్, తెలుగుగంగ ప్రాజెక్టులను సందర్శించడమైనది. ఈ సందర్భంగా బుధవారం నంద్యాల రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి గృహంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో బొజ్జా దశరథరామిరెడ్డి, సాగునీటి రంగ విశ్లేషకులు తుంగ లక్ష్మీనారాయణ, రైతుసేవా అధ్యక్షులు అక్కినేని భవానీప్రసాద్, సామాజికవేత్త జొన్నాలగడ్డ రామారావు, సిపిఐ నాయకులు రామాంజనేయులు రైతు నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర మాజీ రాజ్యసభ సభ్యుడు టిజీ.వెంకటేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న.



**పాములపాడు ఆగస్టు 6 రిపబ్లిక్ న్యూస్:-**
కేంద్ర మాజీ రాజ్యసభ సభ్యుడు %డ% బిజెపి సీనియర్ నాయకుడు టి.జి.వెంకటేష్ ను మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా కప్పి, పూలమాల మెడలో వేసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో టీ.జీ.వెంకటేష్ ప్రముఖ వ్యాపారవేత్తగా ఆల్కలిస్ వంటి ఫ్యాక్టరీలను ఏర్పాటు చేసి, ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన గొప్ప సామాజికవేత్త అన్నారు. ఆయన రాజకీయాలలో కూడా అనేక పదవులు చేసి, ప్రజలకు ఉచిత మినరల్ ప్లాంట్ లు తదితర వాటిని ఏర్పాటు చేసి, ఎనలేని సమాజ సేవ చేయడం జరిగిందన్నారు. ఆయన వ్యాపారవేత్తగా దేశ విదేశాలలో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవడం జరిగిందన్నారు. ఆయన కుమారుడు టీ.జీ.భరత్ కూడా తెలుగుదేశం పార్టీ తరఫున కర్నూలు ఎమ్మెల్యేగా గెలుపొంది, ఇప్పుడు రాష్ట్ర మంత్రిగా పనిచేస్తున్నారన్నారు.

# ఆగస్టు 12న నులిపురుగుల నివారణ దినోత్సవం



**నంద్యాల ఆగస్టు 6 (రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి కార్యాలయంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఆర్ వెంకటరమణ అధ్యక్షతన నంద్యాల జిల్లాలోని ప్రైవేట్ స్కూల్ యాజమాన్య సభ్యుల సమావేశం నిర్వ హించడం జరిగింది ఈ సమావేశంలో ఆగస్టు 12వ తేదీ జరగబోయే నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని చెప్పి తెలియజేయడం జరిగింది భోజనం అనంతరం విద్యార్థులకు ఇచ్చేటువంటి ఆల్బెండజోలు మాత్రలు నమిలి చప్పరించి మింగించవలసిందిగా తెలియజేశారు నులిపురుగులు నివారణ మాత్రను విద్యార్థులకు ఇవ్వడం వలన విద్యార్థులు ఉన్నటువంటి రక్తహీనతను తొలగించవచ్చని అలాగే విద్యార్థులు మరుగుదొడ్లు ఉపయోగించిన తర్వాత మరియు ఆటలు ఆడిన తర్వాత చేతులను శుభ్రం పరచుకోవాలని ఈ సమావేశంలో నంద్యాల జిల్లా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్ వెంకటరమణ గారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రవేట్ స్కూల్ యాజమాన్య కమిటీ బాల మద్దిలేటి ప్రెసిడెంట్ మరియు భాస్కర్ జనరల్ సెక్రెటరీ, దస్తగిరి జిల్లా అడ్వైజర్, రమణయ్య గౌడ్ టౌన్ ట్రెజరర్ వరప్రసాద్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ నెంబర్ వెంకటేశ్వర్లు ఎగ్జిక్యూటివ్ నెంబర్ మరియు జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్లు ప్రోగ్రాం మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# హెల్మెట్ ధరించకపోతే జరిమానా తప్పదు

**ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు :ుట్రాఫిక్ సీఐ మనసురుద్దీన్**



**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 06(రిపబ్లిక్ న్యూస్)**
ట్రాఫిక్ నియమాలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని కర్నూలు ట్రాఫిక్ సీఐ మనసురుద్దీన్ హెచ్చరించారు. ప్రజల ప్రాణాలు విలువైనవని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించడం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.బుధవారం నాడు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ బాబు ప్రసాద్ సూచనలతో 'ట్రాఫిక్ అవగాహన మరియు హెల్మెట్ స్పెషల్ డ్రైవ్' నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ డ్రైవ్ క్రమంలో కిడ్స్ వరల్డ్, రాజ్ విహార్ ప్రాంతాల్లో వాహనదారులను తనిఖీ చేశారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపినవారిపై జరిమానాలు విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిబ్బంది ప్రజల్లో హెల్మెట్ ఉపయోగంపై అవగాహన కల్పించారు. యువత ముఖ్యంగా రోడ్డు భద్రతను నిర్లక్ష్యం చేయకుండా శ్రద్ధ వహించాలని సీఐ మనసురుద్దీన్ సూచించారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని, లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. రక్షణ కోసం హెల్మెట్ ధరించాలన్న సందేశాన్ని ప్రజలలోకి తీసుకెళ్లే ఉద్దేశంతో ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగుతాయని తెలిపారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com